



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 273 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 21 జూన్ 2025 పేజీలు : 12 వెల : 2/-


## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం



- ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష నేర్చుకోవాలి
- భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదు

## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్

- ఢిల్లీకి రానున్న 1,000 మంది భారతీయ విద్యార్థులు
- శుక్రవారం అర్థరాత్రి చేరిన తొలివిమానం
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేత



## ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం


- ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారు
- రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణం
- ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ



# ఏపీ గ్రౌండ్ రియాలిటీ



- ఎంపీ,ఎమ్మెల్యేలు, మంత్రులపై సంచలన సర్వే!
- రాష్ట్ర మంత్రివర్గంలో ఆరుగురు మంత్రుల తీరు బాగుంది
- ఏపీలో కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకుంది
- గ్రీన్ జోన్లో 32 మంది ఎమ్మెల్యేలు
- ఆరెంజ్ జోన్ లో 90 నియోజకవర్గాలు ఉన్నాయి.
- రెడ్ జోన్ లో 53 నియోజకవర్గాలు నిలిచాయి.




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

ఏపీలో కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకుంది. రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి సమయంలో ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? కూటమి ప్రభుత్వం ఎలా పని చేస్తోంది? తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని చేపట్టిన సర్వే ఫలితాలను రైజ్ సంస్థ ప్రకటించింది. 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ సీట్లలోనూ టార్గా పరిస్థితులను వివరిస్తూ ప్రవీణ్ పుల్లట నేతృత్వంలోని రైజ్ సర్వే సంస్థ గత కొద్ది రోజులుగా సర్వే - మిగతా3లో



మనం గర్వపడాల్సిన రోజు, యావత్ దేశంతో పాటు

## ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది

- 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్
- మోదీ గారికి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం
- జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా
- చంద్రబాబు గారు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి వచ్చాను
- విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేష్
- గిన్నీస్ రికార్డ్ సృష్టించేలా 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసిన 25వేల మంది గిరిజన విద్యార్థులు



'బుచ్చయ్య.. వయసుకు తగ్గ

## మాటలు మాట్లాడయ్యా'

- బుచ్చయ్య చౌదరి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- జగన్ తల నరికితే తప్పేంటి అంటారా..?
- బుచ్చయ్య చౌదరి వయస్సు తగ్గట్లుగా నడుచుకోవాలి
- 77 ఏళ్లు వచ్చినా ఇంకా ఏదో ఆశించి మాట్లాడుతున్నారు.

**తాడేపల్లి**

టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరికి మాజీ మంత్రి సాకే శైలజానాథ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వయసుకు తగ్గట్లు మాట్లాడాలని హితువు పలికారు. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బుచ్చయ్య చౌదరి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. జగన్ తల నరికితే తప్పేంటి అంటారా..?. బుచ్చయ్య చౌదరి వయస్సు తగ్గట్లుగా నడుచుకోవాలి. 77 ఏళ్లు వచ్చినా ఇంకా ఏదో ఆశించి మాట్లాడుతున్నారు. చంద్రబాబు మెప్పు కోసం - మిగతా3లో

# సందడిగా మారిన విశాఖ

- నగరమంతా సందడిగా మారనుండటంతో రెండు రోజుల పాటు అధికారిక సెలవులు
- ఒకవైపు ఆరోగ్య చైతన్యాన్ని మిళితం చేస్తూ యోగా దినోత్సవం
- మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు

## యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- యోగా మన సంస్కృతి, మన సంపద
- శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం
- విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం
- ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం.



**విశాఖపట్నం:**

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా నాయకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడారు. "యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం. ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం. వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటంతో పాటు భవిష్యత్ తరాలకూ అందిద్దాం" అని పిలుపునిచ్చారు.

వారిని ఓ కంట

## కనిపెట్టండి

- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం..
- అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని
- సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి
- వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోం
- ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు



వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని - మిగతా3లో

# ఏపీ గ్రౌండ్ రియాలిటీ..

-మొదటిపేజీ తరువాయి

చేపట్టింది. ఇప్పటివరకు రీజియన్ల వారీగా ఫలితాలను ప్రకటించిన ప్రవీణ్ పుల్లట. ఇప్పుడు సమగ్రంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను, సర్వేలో తేలిన అంశాలను వెల్లడించారు. ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ పెద్దల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం, ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరు వంటివి ఈ సర్వేలో వెల్లడయ్యాయి. ప్రభుత్వ పనితీరుకు సంబంధించి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని 52.8% ప్రజలు అభిప్రాయపడ్డారు. బాగాలేదని 26%.. ఫర్వాలేదని 21.2% ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ పనితీరు బాగుందని అడిగితే.. కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని 51%, వైసీపీ ప్రభుత్వ పనితీరు బాగుందని 38 శాతం మంది అభిప్రాయపడ్డారు. మరో 11 శాతం మంది మాత్రం చెప్పలేమని చెప్పేశారు. ఎక్కువ సంక్షేమం అందించిన సీఎం జగన్ అని 52%, చంద్రబాబు అని 48 శాతం మంది చెప్పారు. కూటమి ఎమ్మెల్యేల పనితీరు గురించి అడిగితే బాగుందని కేవలం 28 శాతం మంది చెప్పడం విశేషం. 64 శాతం మంది బాగాలేదని తేల్చి చెప్పడం గమనార్హం. ఏ సీఎం హయాంలో అభివృద్ధి ఎక్కువగా జరిగిందని అడిగితే చంద్రబాబు అని 59%, జగన్ అని మరో 41 శాతం మంది చెప్పారు. అమరావతిపై అభిప్రాయం అడిగితే దానిపైన ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారని 78% మంది, రాజధాని అభివృద్ధి చెందాలని మరో 22 శాతం మంది తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు రాష్ట్ర మంత్రివర్గంలో ఆరుగురు మంత్రుల తీరు బాగుందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, లోకేష్, నారాయణ, రామానాయుడు, పయ్యావుల కేశవ్ పనితీరు బాగుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అచ్చెనాయుడు, ఆనం రామనారాయణరెడ్డి పనితీరు పర్వాలేదని చెప్పారు. కానీ పదిమంది మంత్రుల పనితీరు బాగాలేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, పార్థసారథి, దూల బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.

ఎంపీల పనితీరుకు సంబంధించి గ్రీన్ జోన్లో తొలి స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్, రెండో స్థానంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు, మూడో స్థానంలో బైరెడ్డి శబరి, నాలుగో స్థానంలో కేసినేని చిన్ని, ఐదో స్థానంలో లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆరో స్థానంలో పుట్టా మహేష్, ఏడో స్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ గురుమూర్తి ఉన్నారు. ఆరెంజ్ జోన్ లో బాలసౌరి, శ్రీ భరత్, పురందేశ్వరి, కలిశెట్టి అప్పలనాయుడు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, దగ్గుమల్ల ప్రసాదరావు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం రమేష్, శ్రీనివాస వర్మ, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, హరీష్ మాధుర్ ఉన్నారు. రెడ్ జోన్ లో మాగుంట శ్రీనివాసుల రెడ్డి, తెన్నేటి కృష్ణ ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ, వైయస్ అవినాష్ రెడ్డి, తనుజారాణి, బస్తిపాటి నాగరాజు ఉన్నారు.

గ్రీన్ జోన్ లో 32 మంది..ఎమ్మెల్యేల విషయానికి వస్తే గ్రీన్ జోన్లో 32 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఇచ్చాపురం, టెక్కలి, బొబ్బిలి, అనకాపల్లి, భీమిలి, గాజువాక, నర్సీపట్నం, పాయకరావుపేట, విశాఖ తూర్పు, అమలాపురం, మండపేట, పిఠాపురం, రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, గోపాలపురం, పాలకొల్లు, ఉండి, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు, మంగళగిరి,పొన్నూరు, కొండెపి, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, చంద్రగిరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు, పులివెందుల, హిందూపూరం, ఉరవకొండ, బనగానపల్లి నియోజకవర్గాలు సేఫ్ జోన్ లో ఉన్నాయి.

ఆరెంజ్ జోన్ లో 90 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆమదాలవలస , ఎచ్చెర్ల,పలాస, గజపతినగరం, నెల్లిమర్ల, సాలూరు, కురుపాం, విజయనగరం, రాజాం,ఎస్ కోట, చోడవరం, పెందుర్తి, విశాఖ నార్త్,విశాఖ వెస్ట్, ప్రత్తిపాడు, అనపర్తి,జగ్గంపేట, కొత్తపేట, ముమ్మిడివరం, పెద్దాపురం, రంపచోడవరం, తుని, అచంట, దెందులూరు, కైకలూరు, నరసాపురం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, గన్నవరం, జగ్గయ్యపేట, మచిలీపట్నం, మైలవరం, నందిగామ, నూజివీడు, పామర్రు,, పెడన, పెనమలూరు, విజయవాడ వెస్ట్, బాపట్ల, చిలకలూరిపేట, గురజాల, వినుకొండ, మాచర్ల, రేపల్లె,తాడికొండ, తెనాలి, వేమూరు, దర్శి,అద్దంకి, పర్చూరు, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం, ఒంగోలు,ఆత్మకూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి, చిత్తూరు, మదనపల్లె, నగరి, పీలేరు,తంబళ్లపల్లె, జమ్మలమడుగు, కడప,కమలాపురం,, మైదుకూరు, ప్రొద్దుటూరు, రాజంపేట, రాయచోటి, ధర్మవరం, కదిరి, కళ్యాణదుర్గం, మడకశిర, పెనుకొండ,పుట్టపర్తి, రాప్తాడు, రాయదుర్గం, తాడిపత్రి,డోన్, కర్నూలు, మంత్రాలయం, నందికొట్కూరు, నంద్యాల,పత్తికొండ, శ్రీశైలం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు ఉన్నాయి. రెడ్ జోన్ లో 53 నియోజకవర్గాలు నిలిచాయి. నరసన్నపేట, పాతపట్నం, శ్రీకాకుళం, చీపురుపల్లి, పార్వతీపురం, పాలకొండ, అరకు, మాడుగుల,పాడేరు, విశాఖ సౌత్, ఎలమంచిలి, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, గన్నవరం, రాజానగరం, రామచంద్రపురం, రాజోలు, భీమవరం, చింతలపూడి, కొవ్వూరు, పోలవరం, ఉంగటూరు, అవనిగడ్డ, గుడివాడ, తిరువూరు, గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, ప్రతిపాడు, సత్తెనపల్లి, నరసరావుపేట, పెదకూరపాడు, చీరాల, సంతనూతలపాడు, గూడూరు, కావలి, ఉదయగిరి, సూళ్లూరుపేట,జీడి నెల్లూరు, పూతలపట్టు, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, బద్వేలు, రైల్వేకోడూరు, అనంతపురం అర్బన్,సింగనమల, గుంతకల్, ఆదోని, ఆళ్లగడ్డ, ఆలూరు, కోడుమూరు, పాణ్యం ఉన్నాయి.

### మనం గర్వపడాల్సిన రోజు, యావత్ దేశంతో పాటు

# ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్:** ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు అని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిందని, ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ నెల 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నీస్ రికార్డ్ సృష్టించేలా 25 వేల మంది అల్లూరి జిల్లా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే నాకు గుర్తుకువచ్చేది కమిట్ మెంట్, పట్టుదల. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు మీరు ఆనాడు చేసినప్పుడు మేం అందరం ఆశ్చర్యపోయాం. అంటే ఒక్క పిలుపుతో మీరంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.



**25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్**

ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు. యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిన రోజు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈ రోజు మన గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు. దాదాపు 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం ఇదొక వరల్డ్ రికార్డ్. దీనిని రేపు ప్రకటిస్తారు. ఇక్కడున్న పిల్లలందరికీ గౌరవ ప్రధాని గారి తరపున, ముఖ్యమంత్రి గారి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని, ఎన్నడూ జరగని విధంగా చేసి చూపిస్తామని ప్రధాని గారిని గౌరవ ముఖ్యమంత్రి గారు కోరడం జరిగింది. దీంతో ఎన్నడూ లేనివిధంగా 5 లక్షల మంది రేపు యోగాంధ్రలో పాల్గొని గిన్నీస్ రికార్డ్ సృష్టించబోతున్నారని తెలియజేస్తున్నా.

**చంద్రబాబు గారు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి వచ్చాను**

యోగా అనేది కేవలం ఆసనాలు కాదు.. మన జీవన విధానం. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా మీ వయసులో ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు నాతో యోగా చేపించేవారు. ఉదయం మేల్కోవాలంటే ఆయనను తిట్టుకునేవాడిని. ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ రోజు నేను ఈ స్థాయికి వచ్చాను. అదే క్రమశిక్షణ, పట్టుదల మీ అందరిలో ఉంది. దీనిని మరువొద్దు. ఏ ఆశయాల కోసం మీరు ముందుకు వెళ్ళాలనుకుంటున్నారో ఆ ఆశయాల కోసం నడవండి. విజన్ తో పనిచేయండి. మీరు ఏదైతే సాధించాలనుకున్నారో ఆ శక్తి మనలో ఉంది. మనం అందరం కలలు కనాలి. మన కుటుంబం, గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశాన్ని మార్చాలనే కలలు కనాలి. అందుకోసం కష్టపడి పనిచేయాలి. పట్టుదలతో పనిచేయాలి. ఏ ఆశయం పెట్టుకున్నామో దానిని సాధించాలని కోరుతున్నా. మంత్రి సంధ్యారాణి గారిని ఈ సభాముఖంగా అభినందిస్తున్నా. ఇది ప్రారంభం మాత్రమే. ఏ పట్టుదలతో విద్యార్థులు సూర్యనమస్కారాలు చేశారో మా అందరిపై బాధ్యత పెరిగింది.

**జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా**

జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా చేసేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది. కలెక్టర్ దినేష్ కుమార్ గారిని కూడా నేను అభినందిస్తున్నా. ఏడాది కాలంగా విద్యార్థులతో అద్భుతంగా ప్రాక్టీస్ చేయించారు. మాస్టర్ గారు కూడా పట్టుదలతో శిక్షణ ఇచ్చారు. ఈ రోజు విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇందుకు విద్యార్థులందరికీ నా కృతజ్ఞతలు. ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు.

**మోదీ గారికి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం**

ఆంధ్రులుగా మన కోరికలన్నీ గౌరవ ప్రధాని గారు తీరుస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపారు. విశాఖకు రైల్వే జోన్ కోరితే రైల్వే జోన్ ఇచ్చారు. ఆగిన ప్రజారాజధాని అమరావతి పనులు ప్రారంభించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎన్టీపీసీ లాంటి సంస్థలు కావాలని అడిగితే ఇచ్చారు. ఏపీ అన్నా, విశాఖ అన్నా ప్రధాని గారికి చాలా ప్రేమ. ఏడాదిలో రెండో సారి ప్రధాని విశాఖ వస్తున్నారు. ఆయనకు ఒక కానుకగా ఈ రోజు మనం అందరం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం.

**దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు**

మిమ్మల్నందరినీ చూస్తుంటే మా అబ్బాయి దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. మీ అందరిలో ఉన్న క్రమశిక్షణ, పట్టుదలను దేవాన్ష్ కు నేర్పించాల్సిన అవసరం ఉంది. మాస్టర్ గారు ఏ ఆదేశాలైతే ఇచ్చారో క్రమశిక్షణ, పట్టుదలతో పాటించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారని, దేశానికే దిశానిర్దేశం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సీఎస్ విజయానంద్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎం.టి కృష్ణబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమాత్య...కోసం మారారా

**ఏలూరు :** దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చాపకింద నీరులా పనిచేసుకుపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆయన తన నాయకత్వాన్ని మరింతత పటిష్టం చేసుకునే దిశగా అడుగులువేస్తున్నట్లు కనపడుతుంది. వివాదాలకూ దూరంగా ఉంటున్నారంటే చింతమనేనిప్రభాకర్ కు పార్టీ పెద్దల నుంచి ఏదో సూన లాంటిది వచ్చినట్లే కనపడుతుంది. అందుకే చింతమనేని ప్రభాకర్ గత ఏడాది కాలంగా కాంట్రవర్సీ జోలికి వెళ్లకుండా తన పనులను మాత్రం నెరవేర్చుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశంపార్టీలో ఫైర్ బ్రాండ్ లీడర్. గతంలో ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఇరుక్కునే వారు. ఆయన వివాదంలో లేకపోతేనే నాడు వార్త అయ్యేది. కానీ నేడు ఏడాది నుంచి తన పనేదో తానుచేసుకుపోతున్నారంటే ఏదో ఉందన్నది పార్టీలోనూ, దెందులూరు నియోజవర్గం టీడీపీ క్యాడర్ లో జరుగుతున్న చర్చ. తెలుగదేశంపార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని ప్రభాకర్ స్టయిల్ వేరుగా ఉంటుంది. వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్నది వాస్తవం. పార్టీ అంటే పడిచచ్చిపోయే నేత కావడంతో చింతమనేని ప్రభాకర్ ను టీడీపీ నాయకత్వం దూరం పెట్టదు.చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆ సానుభూతితో పాటు కూటమి హవా కూడా తోడవ్వడంతో 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అబ్బయ్యచౌదరిపై విజయం సాధించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చింతమనేని ప్రభాకర్ పూర్తిగా సాధుజీవిగా మారారు. గతంలో అధికరారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు చింతమనేనిని ఇలా చూడలేదన్నది పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్న మాట. సన్నిహితుల సూచనలతో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. తర్వాత కూడా ఆయన తగ్గలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. తాను నిత్యం నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తున్నా ఎందుకు ఓటమి చెందానన్నది తనకే అర్థంకావడం లేదన్నది చింతమనేని ప్రభాకర్ సన్నిహితులవద్ద వ్యాఖ్యానిస్తుంటారట. అయితే వివాదాల వల్లనే ఆయనను జనం 2019 ఎన్నికల్లో దూరం పెట్టారని సన్నిహితులు చెప్పడంతో ఇప్పుడు ఆయన పెద్దగా

## 'బుచ్చయ్య.. వయసుకు తగ్గ మాటలు మాట్లాడయ్యా'

-మొదటిపేజీ తరువాయి

తాపత్రయం పడుతున్నారు. జగన్ పేరు వింటేనే టీడీపీ నేతలు భయపడుతున్నారు. ఏపీ రాష్ట్ర రాజకీయాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ప్లకార్డులో పుష్ప సినిమా డైలాగులు రాసినా కేసు పెట్టారు. టీడీపీ కుట్రలకు వారి పార్టీ కార్యకర్త రవితేజ బలయ్యాడు.రవితేజ టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న సభ్యుడు. వాళ్ళ కుటుంబం మొత్తం టీడీపీలోనే ఉన్నారు.రవితేజకు ఆ ప్లకార్డు ఇచ్చి పంపింది టీడీపీనే. దానికి టీడీపీ మంత్రి రామానాయుడు పెద్ద ఎత్తున ప్రచారం చేశాడు.ఈ కుట్ర మొత్తం టీడీపీ ఆఫీస్‌లోనే జరిగింది. సినిమాలో డైలాగ్‌లను పట్టించుకోవద్దని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా చెప్పారు. జగన్ పేరు వింటేనే టీడీపీకి భయం వేస్తోంది. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న జగన్‌కు రక్షణ లేదు. ప్రతిపక్షాన్ని.. జగన్‌ను భూస్థాపితం చేస్తామని చంద్రబాబు మాట్లాడారు. మీ భాషను మీ వీడియోలు చూస్తే అర్థం అవుతుంది. నారా లోకేష్ కడ్రాయర్లతో పరిగెత్తిస్తామన్నారు. డిప్యూటీ సీఎం ఊగిపోతూ అనేక మాటలు మాట్లాడారు. మీరు పరమార్శలకు వెళ్తే మేం వద్దన్నమా..?

**బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలపై సాకే శైలజానాథ్ దిమ్మతిరిగే కౌంటర్**

జగన్ పట్ల కుట్రలు జరుగుతున్నాయేమో అన్న అనుమానాలున్నాయి. అందులో భాగంగానే జగన్ భద్రతను కూడా తగ్గించారు. జగన్ లేకుంటే మిమ్మల్ని ప్రశ్నించే వాళ్లు కూడా ఉండరని భావిస్తున్నారా..?.కుప్పంలో అప్పు కట్టలేదని ఒక మహిళను చెట్టుకు కట్టేస్తే.. ఐదు లక్షలు ఇచ్చి పాపం కడిగేసుకుంటారా?. ప్రకాశం జిల్లాలో మీ నేత వీరయ్య చౌదరిని హత్య చేసింది మీ వాళ్లు కాదా?.రాజకీయాల్లో హింసాత్మక ప్రవృత్తిని పెంచి పోషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై వందల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. ఓడినా.. మీరు ఎంత హేళన చేస్తున్నా మిమ్మల్ని ప్రశ్నిస్తుంది ఒక్క జగన్ మాత్రమే. భూస్థాపితం చేస్తా అని చంద్రబాబు మాట్లాడితే తప్పులేదా..?'అని ప్రశ్నించారు.

## వారిని ఓ కంట కనిపెట్టండి

-మొదటిపేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి పవన్ పోలీసులకు ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎవరైనా చట్ట ప్రకారం నియమనిబంధనలను పాటించేలా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదని.. కచ్చితంగా అలాంటివారిపై రౌడీ షీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని అన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించేవారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిని ఓ కంట కనిపెట్టాలని పోలీసులను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను చేసేవారిని ప్రజలంతా గమనించాలి కోరారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోకూడదని పేర్కొన్నారు.

## సందడిగా మారిన విశాఖ

-మొదటిపేజీ తరువాయి

సెలవులు ప్రకటించడం ద్వారా ట్రాఫిక్, జనసంద్రం వంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా, ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించారు. అంటే ఈ రెండు రోజులు సముద్రంలో పడవలు కనిపించవు. ఎందుకంటే భద్రతే ముఖ్యం. ఇది మత్స్యకారులకు తాత్కాలిక అసౌకర్యంగా కనిపించినా, దేశ భద్రత పరంగా చూస్తే, అవసరమైన జాగ్రత్తే. ఈ కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రాధాన్యత ఇచ్చిన అంశం.. ప్రత్యామ్నాయ వేదికగా ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో కూడా ఏర్పాట్లు. అంటే మోదీ పర్యటన, వాతావరణ పరిస్థితులను బట్టి వేడుకల వేదికను మార్చే అవకాశం కూడా ఉంటుంది. అధికారులు ఎలాంటి అవాంతరం లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఈ వేడుకలు కేవలం యోగా ప్రదర్శనలు మాత్రమే కాదు. ఇది మన సంప్రదాయం, ఆరోగ్య జీవనశైలి, దేశ గౌరవం అన్నీ కలిసొచ్చే సందర్భం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రభుత్వం వారి సామాజిక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. యోగా వంటి సంప్రదాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఇది ఒక చారిత్రక ముందడుగు అని చెప్పొచ్చు. విశాఖ నగరం ప్రస్తుతం పూర్తిగా యోగా మూడ్‌లోకి వెళ్లిపోయింది. రోడ్డులన్నీ శుభ్రంగా మెరిసిపోతున్నాయి. ఫ్లెక్సీలు, డెకరేషన్లు, బీచ్ రోడ్ వెంట ప్రత్యేక ఏర్పాట్లు నగరాన్ని మరోసారి వేడుకల నగరంగా మార్చాయి. అంతే కాదు, కేంద్రం నుండి పలువురు ఉన్నతాధికారులు, యోగా గురువులు, ఆయుర్వేద, నాటురోపతి రంగాల నిపుణులు కూడా విశాఖకు రానున్నారు. సారాంశంగా చూస్తే, ఈ యోగా డే వేడుకలు విశాఖను మరోసారి జాతీయ వార్తలకీ, ప్రపంచ దృష్టికీ తెస్తున్నాయి. బీచ్ సిటీగా మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికత, ఆరోగ్య చైతన్యానికి కేంద్రంగా మారుతోన్న విశాఖకు ఇది ఒక పెద్ద గుర్తింపు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, అధికారుల సమర్థ కార్యాచరణ, ప్రజల సహకారం.. ఇవన్నీ కలిసొస్తే విశాఖ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం ఖాయం. ఇప్పుడైతే చెప్పాలి.. విశాఖలో ఇప్పుడు ప్రతి శ్వాస యోగా శ్వాసే!

## లిక్కర్ లీడర్ల వంతు....

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎప్పుడు ఏంజరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ ఈ కేసులో తొమ్మిది మంది అరెస్టయ్యారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తో ఇక వరసగా రాజకీయ నేతలు అరెస్ట్అవుతారన్న ప్రచారం జరుగుతుంది. 2019 నుంచి 2024 మధ్య మద్యంవిక్రయాల్లో పెద్దయెత్తున కుంభకోణం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. కొన్ని నెలల నుంచి దీనిపై సుదీర్ఘంగా దర్యాప్తు చేస్తున్న సిట్అధికారులు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇచ్చిన క్లూ ఆధారంగా రాజ్ కేసిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో రాజ్ కేసిరెడ్డి కీలక నిందితుడని పేర్కొన్నారు. ఇదే కేసులో రాజ్ కేసిరెడ్డి, చాణక్య, పైలా దిలీప్, సజ్జల శ్రీధర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఇక తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా అరెస్టయ్యారు. ఆయనతో పాటు చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేశ్ నాయుడును కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి పేరు బాగా ప్రచారంలో ఉంది. మిథున్ రెడ్డి ఇప్పటికే తనను అరెస్ట్ చేయవద్దంటూ ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో ఈ కేసులో బిగ్ బాస్ పేరు కూడా ప్రముఖంగా వినిపస్తుంది. దీంతో చెవిరెడ్డి తర్వాత ఎవరు అరెస్టవుతారన్న దానిపై ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో 37, 38 నెంబరు నిందితులుగా ఉన్నవారిని అరెస్ట్ చేయడంతో ఇక తర్వాత ఎవరన్నది హాట్ టాపిక్ గా మారింది. కోట్లాది రూపాయలను విదేశాలకు తరలించారని ఇప్పటికే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేసు నమోదు చేశారు. రిమాండ్ లో ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, రాజ్ కేసిరెడ్డిలను విచారించారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ కూడా దర్యాప్తు చేస్తుంది. అయితే చెవిరెడ్డి అరెస్ట్ తో రాజకీయ నేతల అరెస్ట్ ల పర్వం ప్రారంభమయినట్లే కనిపిస్తుంది. ఇక దీంతో తర్వాత మిథున్ రెడ్డి ని అదుపులోకి తీసుకుంటారా? లేక అంతకంటే అత్యున్నత స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తారా? అని వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలయింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 21 జూన్ 2025




www.viswamvoice.com

# రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మండలంలో చిన్న కొండేపూడి గ్రామ పంచాయతీకి చెందిన రాజుపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు తన సొంత నిధులతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్,స్వీట్స్ ఉచితంగా అందజేశారు. దాంతో విద్యార్థులంతా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. విద్యార్థులకు ఉచితంగా పెన్నులు,పెన్సిల్స్,స్వీట్స్,పుస్తకాలను అందించిన సిపిఐ ఎంఎల్ పార్టీ పలివెల వీరబాబుకు ప్రధానోపాధ్యాయుడు రుంజల పాపారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున ఈ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో నోట్ పుస్తకాలు కొనుక్కోలేని విద్యార్థులు ఎవరైనా ఉంటే ఆప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నాకు తెలియజేస్తే వారికి ఉచితంగా నోట్ పుస్తకాలను అవసరమైనవి అందించడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని పలివెల ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, అభ్యసనను ప్రభావితం చేసే అంశాల్లో ముఖ్యమైనది విద్య మాత్రమే అని నేటి కూటమి ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అందుకు అధ్యాపకులు,ఉపాధ్యాయులు విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి విద్యను అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని అన్నారు. తరగతి గదులు



ఆకర్షణీయంగా ఉండటం వలన విద్యార్థులు ఇష్టపడుతున్నారని ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగిందని అన్నారు. విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, విద్యుదీకరణ డ్యూయల్ డెస్క్ బెంచీలు, డిజిటల్ స్మార్ట్‌క్లాస్ పరికరాలు,గ్రీన్ చాక్‌పిస్ బోర్డులు,కంప్యూటర్,సైన్స్ ల్యాబ్,ఫర్నిచర్ అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని వీరబాబు అన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం,మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విధ్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,క్రీడల్లో రాణించడం వల్ల విద్యా ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున గతంలో ప్రభుత్వ స్కూల్స్ నందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాగా చదువుకునే విద్యార్థులంటే నాకు ఎంతో అభిమానమని అలాంటి విద్యార్థుల అభివృద్ధికి నా వంతు సహకారం అందించడానికి నేనెప్పుడూ సిద్ధమేనని పలివెల అన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సత్యసాయి వాటర్ పైపులను ఏర్పాటుచేసి మంచినీటిని అందించాల్సిన అవసరం అధికాలకు ఉందని అన్నారు. పలు పాఠశాలల్లో మంచినీటి కొరత విద్యార్థులకు ఏర్పడిన సందర్భాలు లేకపోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గ నాయకులు ఈ విషయంపై స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాలేజీ విద్యార్థులు కొంతమంది చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అందుకు విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను చూపించాలని కోరుతున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అలాగే కూటమి నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించడానికి ఒక అడుగు ముందుకు వేయాలని అన్నారు. పేద పిల్లలకు నాయకులు తగిన ప్రోత్సాహాన్ని అందించడం వలన నిరక్షరాస్యత తగ్గి రాష్ట్రం,దేశం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,జిల్లా కమిటీ మెంబర్ కురుకూరి కృపమ్మ,సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు తనయురాలు పలివెల నాగదేవి,మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు,జిల్లా కమిటీ మెంబర్ నందమూరి చిట్టి స్వామి,పాఠశాల ఉపాధ్యాయురాలు సౌపాటి రూప,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీ నాగేశ్వరావు పార్కులో కనీస సౌకర్యాలు కల్పించి మురికి నీటిని తోడించాలి

## దుర్గంధ భరితంగా ఏబీ నాగేశ్వరావు పార్క్.. వ్యాధుల బారిన పడుతున్న ఏబీ నాగేశ్వరావు పార్క్ వాకర్స్ సభ్యులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరం నడి బొడ్డున ఉన్న ఏబీ నాగేశ్వరావు పార్క్ దుర్గంధ భరితంగా మారింది. ఈ పార్కులో వాకింగ్ చేసేందుకు ప్రతిరోజు సుమారు 150 మంది వరకు వస్తుంటారు. పార్కులో ఉన్న చెరువు మురికి నీటితో సంవత్సరాల తరబడి నిల్వ ఉండిపోవడంతో దుర్గంధ భరితంగా మారిందని ఏబీ నాగేశ్వరావు పార్క్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు బొజ్జ రామకృష్ణ, శ్రీధర్, బీర గీతారత్నం లు పేర్కొన్నారు. శుక్రవారం ఏబీ నాగేశ్వరావు పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్కులోని పలు సమస్యలు విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీ నాగేశ్వరావు పార్కులో వాకింగ్ చేసేందుకు వచ్చే వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పార్కు కు చుట్టుపక్కల ప్రాంతాలైన ఆర్యాపురం, లింగంపేట, సీతంపేట, కోటిలింగాల పేట, తుమ్మలవ, కొర్లం పేట తదితర ప్రాంతాల నుంచి వాకర్స్ చెరువు చుట్టూ ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఈ చెరువును ప్రధానంగా లోతట్టు ప్రాంతాలైన, ఆర్యాపురం, సీతంపేట, కోటిలింగాల పేట, లింగంపేట తదితర ప్రాంతాలు వర్షం నీటి వలన ముంపు నివారణ కోసం వినియోగిస్తారని తెలిపారు. వర్షం నీరు ద్వారా చెరువులోకి పసుకళేబరాలు, చెత్తాచెదారం తో నిండిపోవడం, సంవత్సరాల తరబడి మురికి నీరు నిల్వ ఉండిపోవడంతో దుర్గంధ భరితంగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో చెరువు చుట్టూ నివసించే ప్రజలతో పాటు వాకింగ్ కు వచ్చే వాకర్స్ కూడా అంటువ్యాధుల పారిన పడుతున్నారని





అన్నారు. పార్కు నిర్వహణను కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం లేదని తెలిపారు. పార్కు చుట్టూ చెట్లు, తుప్పలు పెరిగిపోయి పాముల బారిన పడుతున్నామని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి అయ్యేసరికి మందు బాబులతో, గంజాయి సేవించే వారితో పార్కు అస్తవ్యస్తంగా ఉంటుందని అన్నారు. మందు బాబులు పార్కులో వాకింగ్ కి వచ్చే వారితో ఘర్షణ పడుతుంటారని తెలిపారు. వాకింగ్ చేసేందుకు వచ్చే మహిళలు భయాందోళనకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాకింగ్ కు వచ్చే మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.వర్షం వస్తే వాకింగ్ ట్రాక్ నీటి తో మునిగిపోతుందని వాకింగ్ చేసేందుకు కూడా వీలు ఉండదని వివరించారు. పార్కులో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు తుప్పు పట్టి పనికి రాకుండా ఉన్నాయని అన్నారు. పార్కు సమస్యలపై స్థానిక నాయకులతోను మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏబీ నాగేశ్వరావు పార్కులో వాకింగ్ ట్రాక్ ఎత్తుచేసి వినియోగం లోకి తీసుకురావాలని, అలాగే మురికి నీరు చెరువు నుంచి తొలగించి దుర్వాసనను పోగొట్టి వాకర్స్ ఆరోగ్యం పరిరక్షించాలని కోరారు. పార్కు సమస్యలపై సోమవారం గ్రీవెన్స్ సెల్ లో మున్సిపల్ కమిషనర్ కు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, సచివాలయం సిబ్బందికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వాణి, ఉగ్గిన ధనలక్ష్మి, యు.లక్ష్మి, పి. జ్యోతి, అమ్మాజీ,బర్ల లక్ష్మి, ప్రభవతి,నేమాల వెంకటలక్ష్మి, సత్యవతి ,లక్ష్మి ,అప్పారావు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.యు.ఐ.లో చేరిన విద్యార్థులు - కందువాలువేసి ఆహ్వానించిన టి.కె.,బిల్డర్ బాబి



**రాజమహేంద్ర వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యు. ఐ.లో చేరారు.మోటారు సైకిళ్ళ మీద ర్యాలీగా వచ్చిన 95 మంది విద్యార్థులు మున్సిపల్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో ఎన్.ఎస్.యం.ఐలో చేరారు. విశ్వేశ్వరరెడ్డి వారందరికీ కందువాకప్పి ఎన్.ఎస్.యు.ఐ.లోకి ఆహ్వానించారు.అనంతరం టి.కె.మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఉన్నత స్థాయి నాయకులందరూ వారి రాజకీయ ప్రస్థానం ఎన్.ఎస్.యు.ఐ.నుండే మొదలుపెట్టిన వారేనని ఇప్పుడు చేరిన విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్.ఎస్.యు.ఐ.తరుపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షులుగా ముప్పిడి గోవింద్ అలియాస్ చెర్రీ, రాజమండ్రి రూరల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా సమర్థకుర్తి నాగ దుర్గారావు, రాజానగరం ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడిగా వి. సత్య సాయిరాం అలియాస్ సాయి లను నియమించారు.

# స్టార్ హెల్త్ కార్యాలయంలో రక్తదాన శిబిరం





### తలసీమియా చిన్నారులను ఆదుకోవడానికి ప్రధాన లక్ష్యం

### రక్తదాన శిబిరాన్ని నాందిగా తీసుకుని ఇకపై మరిన్ని సేవలు

### 100 మంది వరకు రక్తదానం

### సీనియర్ సేల్స్ మేనేజర్ పచ్చిపులుసు ప్రసాద్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి స్థానిక దానవాయిపేట లో ఉన్న స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్యాలయంలో సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ కెబిబి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా తలసీమియా చిన్నారుల సహాయార్థం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సేల్స్ మేనేజర్ పచ్చిపులుసు ప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారంతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలనే తపనతో పనిచేసే తమ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ విధంగా తలసీమియా చిన్నారులను ఆదుకోవడానికి రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ సంస్థ సేవా కార్యక్రమాలకు ఈ రక్తదాన శిబిరాన్ని నాందిగా తీసుకుని ఇకపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు సాగుతామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు తలసీమియా చిన్నారులను ఆదుకోవడంలో ఎప్పుడు ముందుండే విక్రమ్ జైన్, అమీర్ పాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రోత్సాహంతో తాము ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సేల్స్ మేనేజర్లు, ఏజెంట్లు, కలెక్టివ్స్ 100 మంది వరకు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసారు. మురమండకు చెందిన ఎస్కె వల్లీ ఇదే శిబిరంలో 100వ సారి రక్తదానం చేసి అందరిలో స్ఫూర్తిని నింపారు. అమీర్ పాషాను దుశ్శాలువా, జ్ఞాపికతో అభినందించారు. చీఫ్ సేల్స్ మేనేజర్ పచ్చిపులుసు ప్రసాద్ రావు , బ్రాంచ్ మేనేజర్ జె.వెంకటసాయి, మండపేటకు చెందిన ఐ.భూషణం చేతులమీదుగా రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందచేసారు. కార్యక్రమంలో స్టార్ హెల్త్ సేల్స్ సిబ్బంది, ఏజెంట్లు పి.పేరయ్య శ్రేష్టి, వి.శ్రీనివాసరావు, రాయుడు, మధుసూధనరావు, శ్రీకాంత్, పివి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం మండల ఎంఆర్ఓ ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవము



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కార్యాలయం వద్ద రెవెన్యూ దినోత్సవ సందర్భంగా మండల ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. భూమి రికార్డుల నిర్వహణ పన్నుల వసూలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని వక్తలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం రెవెన్యూ సిబ్బందికి ఆత్మీయ కలయికకు వేదికగా నిలిచింది. వారి సేవలను గుర్తించి అభినందించారు.ఈ వేడుకల్లో డిప్యూటీ తహసిల్దార్ సునీతతో పాటు మండలంలోని పలు గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చినకొండేపూడి పంచాయతీ కార్యదర్శిపై ఫీల్డ్ అసిస్టెంట్ దాడి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం చినకొండేపూడిలో ఒక షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. చినకొండేపూడి సాయిబాబా గుడి సమీపంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌పై ఫీల్డ్ అసిస్టెంట్ ఆకాశపు శ్రీను దాడికి పాల్పడ్డారు. ఉపాధి పనులకు సంబంధించిన వివరాలు అడిగినందుకు కార్యదర్శిపై దౌర్జన్యం చేసినట్లు తెలుస్తోంది.స్థానిక వర్గాల సమాచారం ప్రకారం పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి పనుల నిమిత్తం కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆకాశపు శ్రీనును కొన్ని వివరాలు అడిగారు. దీనికి శ్రీను నేనంటే ఏంటో చూపిస్తాను అంటూ కార్యదర్శిపై బెదిరిస్తూ కోపంగా కేకలు వేశారు. అక్కడితో ఆగకుండా, శ్రీనివాస్‌పై దురుసుగా మాటల దాడికి పాల్పడటంతో పాటు భౌతిక దాడికి ప్రయత్నించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

# రఘుదేవపురంలో దేవపు వెంకటేష్ కుమారులను పరామర్శించిన బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామానికి చెందిన, దేవపు వెంకటేష్ వారి ఇరువురి కుమారులు ఇటీవల అనారోగ్యం కారణంగా వైద్యం పొందుతున్నారని తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి, రఘుదేవపురం లోని వారి స్వగృహానికి వెళ్లి, పలకరించారు. త్వరగా కోలుకోకుంటారని మనస్ఫూర్తిగా చెబుతూ, మనోధైర్యంతో ఉండాలని ఆత్మీయంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వీఆర్ఏ మౌళి




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామ రెవెన్యూ సహాయకులుగా వి ఆర్ ఏ గా విధులు నిర్వహిస్తున్న పిట్టా వెంకట మౌళి కాకినాడ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.జూన్ 20వ తేదీ శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ మౌళిని కాకినాడ జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నిడమర్తి సురేష్, జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయ అధికారులు, మండల వీఆర్ఏలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్దూ అకాడమీ పూర్వవైభవానికి చర్యలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రి సిటీలోని ఉర్దూ అకాడమీ నిర్లక్షానికి గురై మరుగునపడిందని ముస్లిం మైనారిటీ నాయకులు మండిపడ్డారు. ముస్లింమైనారిటీల పిల్లలు విద్యా, ఉద్యోగ రంగాల్లో నిష్ణాతులయ్యేందేకు 2004లో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి నగరంలోని గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పైన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేశారని, దీని ద్వారా ఎంతోమంది ముస్లిం మైనారిటీల విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారని వారు పేర్కొన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఎన్డీయే కూటమి ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ మైనారిటీ నాయకుడు మహ్మద్ అస్లాం, జనసేన నాయకుడు షేక్ బాషా లిమ్రా మాట్లాడారు. మహ్మద్ అస్లాం మాట్లాడుతూ ఉర్దూ అకాడమీలో కంప్యూటర్లు, ఫ్యాన్లు పనిచేడంలేదని, శ్లాబ్ శిధిలావస్థ లోఉందని, ఫ్లోరింగ్ దెబ్బతిందని, విద్యార్థులు ఎవరూ రావడంలేదని, అక్కడ కనీసం నిలబడి ఉండలేని దుస్థితిలోకి ఉర్దూ అకాడమీ ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. అక్కడి ఉద్యోగులు మాత్రం నెలనెలా జీతాలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆ ఉద్యోగులను ఆరా తీస్తే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉర్దూ అకాడమీకి జగన్ ఒక్క రూపాయి మంజూరు చేయలేదని ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వలేదని చెప్పారని అస్లాం తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా ఈ విషయం తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఉద్యోగులను నిలదీశారని ఆయన




చెప్పారు. ఉద్యోగులు మాత్రం నెలకు రూ.15,600 జీవితంగా తీసుకుంటున్నారని,కాని ఉర్దూ అకాడమీ దుస్థితిని కనీసం తనదృష్టికి తీసుకు రాకపోవడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆగ్రహం వ్యక్తం చేసి ఉద్యోగులకు మోమోలు జారీ చేయించారని అస్లాం చెప్పారు. తక్షణం ఉర్దూ అకాడమీ పునః ప్రారంభించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు నిధులతో కంప్యూటర్లు, యు.పి.ఎస్.లు, టేబుళ్ళు,ఐరన్ సేఫ్, లాకర్లు, సీలింగ్ ఫ్యాన్లు,ఇతర పరికరాలు ఏర్పాటు చేయించి, అక్కడ బాగు చేయించి ప్రతిష్టాత్మకంగి తీర్చదిద్ది మళ్ళీ వెంటనే శిక్షణ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారని ఆయన వివరించారు. గతంలో 2020 సంవత్సరం వరకు ఇక్కడ బ్యాచ్ ల వారీగా విద్యార్థులు డీసీఏ ,డీటీపీ శిక్షణ పొందారని,ఆ తర్వాత మరుగున పడిందని మహ్మద్ అస్లాం చెప్పారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుంచి నగరంలోని ఈద్గా, షాదీఖానాలు, మసీదులు, ముస్లీం బరియల్ గ్రౌండులో సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మైనారిటీలు ఏ సహాయం కావాలన్నా చేస్తున్నారని, పలు మసీదుల ఆవరణల్లో షెడ్లు ఏర్పాటు చేయించారని, రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ప్రతిరోజూ రంజాన్ పండుగ మాదిరి ముస్లిం సోదరులు సంతోషంగా గడిపేలా చేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీలకు ఏ అవసరం వచ్చినా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారని ఆయన అన్నారు. జనసేన నాయకుడు షేక్ బాషా లిమ్రా మాట్లాడుతూ వైసీపీ పాలనలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడ్జెట్ లో రూ.5,300 కోట్లు విడుదల చేశారని ఆయన చెప్పారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రహమత్ నగర్ షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేయించారని, నారాయణపురం మసీదును సొంత నిధులతో అభివృద్ధి చేశారని కొనియాడారు. రంజాన్ మాసంలో పది రోజుల పాటు ఇఫ్తార్ విందులు ఇచ్చారని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. జగన్ హయాంలో అమ్మ ఒడి ఒకరికే ఇస్తే, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం వల్ల ఒక ముస్లిం ఉమ్మడి కుటుంబంలోని 12 మంది పిల్లలకు రూ.లక్షా 56 వేలు జమ అయిందని బాషా లిమ్రా హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి అంటే చంద్రబాబు నాయుడిలా ఉండాలని, ఎమ్మెల్యే అంటే ఆదిరెడ్డి వాసులా ఉండాలని ఆయన అన్నారు.నిర్లక్షంగా వ్యవహరించిన ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు మోమోలు జారీ చేశారని ఆయన చెప్పారు. మీడియా సమావేశంలో మైనారిటీ నాయకులు, ఎస్.కె.బషీర్, ఎం.డి.బాబాఖాన్, రఫిక్ రాజా, మహబూబ్ ఖాన్, మదీనా సాహెబ్, జనసేన బషీర్, గౌస్,షబ్బీర్ తహకురేషీ, ఎండి. హరీస్ తదితరులులు పాల్గొన్నారు.

## ఎంపీ సానా సతీష్ బాబు 10వ ప్రజాదర్బార్ కి వినతులు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం 10వ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 21 వినతులు స్వీకరించి వాటిలో 3 వ్యక్తిగత వైద్య అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్ మెంబెర్ ముత్యాల అనిల్,లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి, పి ఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రికగ్నైజేషన్ లేని స్కూల్స్ కొన్ని అయితే ... బుక్స్ అమ్మకాలు జరిపితే పట్టించుకోలేని అధికారులు

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాయకష్టం చేసుకుని జీవించే నిరుపేద ప్రజలు తమ పిల్లలు తమల కాకుండా ఉన్నత స్థితిలో చూడాలని మంచి స్కూళ్లలో చదివించాలనే ఆశించే తల్లిదండ్రులను కొన్ని ప్రైవేట్ స్కూళ్లు క్యాష్ చేసుకుంటున్నాయి.ప్రైవేట్ స్కూల్లో జాయిన్ చేద్దామంటే యూనిఫాం, ఐడీ కార్డు,బుక్స్ అమ్మకాల్లో దోపిడీఅక్కడే కొనాలి.రూ.20వేల నుంచి రూ.30 వేలు వీటి కొనుగోలుకే జేబులు చిల్లు అవుతున్న పరిస్థితి. కొన్ని స్కూల్స్ రికగ్నైజేషన్ ఉండదు,ట్రేడ్ లైసెన్స్ ఉండదు.. జీఎస్టీ చెల్లించరు.. విద్యాశాఖ దృష్టి గాంధారి దేవి బాటలో నడుస్తున్న పరిస్థితి...ప్రైవేట్ స్కూల్స్ ఫీజులే కాకుండా విద్యార్థులకు అవసరమైన సమస్త సామగ్రి ఆయా కార్పొరేట్ స్కూళ్లలోనే కొనుగోలు చేయాలి. ఐడీ కార్డు, టై, బెల్ట్, సాక్స్, షూ, యూనిఫాం, పుస్తకాలు అన్ని అక్కడే కొనాలి. అత్యధిక శాతం కార్పొరేట్ స్కూళ్లలో వీటి ధరలు 50 నుంచి 60 శాతం అదనంగా ఉంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులువాపోతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన పాఠ్య పుస్తకాలే ఉంటాయి. కార్పొరేట్ స్కూళ్లలో తాము సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరుపుకుంటున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో విద్యతో పాటు విద్యా సామగ్రి అమ్మకాలు జరుపుతున్న వాటికి ట్రేడ్ లైసెన్సు కలిగి ఉండాలి. జీఎస్టీ చెల్లించాలి. అధికశాతం స్కూళ్లలో ట్రేడ్ లైసెన్సు లేకుండా, జీఎస్టీ చెల్లించకుండానే విద్యాసామగ్రి అమ్మకాలు జరిపి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అయా కార్పోరేట్ స్కూళ్లు తయారు చేసుకున్న సొంత




సిలబస్ పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలపై ఆయా స్కూళ్ళ పేర్లు ముద్రించుకుంటున్నారు. ఆవిధంగా పేరు ముద్రిస్తే జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. వీటన్నిటినీ పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న కొన్ని కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు దోచేస్తున్నాయి.పలు కార్పొరేట్ స్కూళ్లలో క్రీడా మైదానాలు కనిపించవు. పీఈటీలు ఉండరు. ఇవన్నీ పట్టించుకోవాల్సిన అధికారులు తమకు అందిన మామూళ్లతో గాంధారి దేవి బాటలో నడుస్తూ కళ్ళకు గంతలు కట్టుకున్నట్టు వ్యవహరిస్తూ ఎవరైనా కంప్లైంట్ ఇస్తే తూతూ మంత్ర ఎంక్వయిరీలు చేస్తూ పేపర్లకు ఛానల్లకు ఫోటోలకు ఫోజులిస్తూ కనిపిస్తున్న పరిస్థితి.

# విశాఖ యోగాంధ్రాలో పాల్గొని విజయవంతం చేద్దాం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుఖాసనం, మనశ్శా%శీ%తి, శరీర స్థిరత్వానికి యోగాసనాలు మంచివి. ప్రతీ రోజూ ప్రతీ ఒక్కరూ యోగాభ్యాసం చేయండి. 21న విశాఖపట్టణం ఆర్కే బీచ్ లోజరిగే ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలో మీరందరూ మాతో కలిసి పాల్గొనాలని ఆహ్వానిస్తున్నానని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు నిచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. దాంతో పాటు ఆమె యోగా సాధన చేస్తూన్న ఛాయా చిత్రాలను కూడా విడుదల చేసారు. నమస్కారం. నేను మీ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభను. ప్రజలకు యోగా ఆవశ్యకతను తెలిపేందుకు, వారిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 17 నుంచి 20 వ తేదీ వరకు జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో స్థానికంగా నేను కూడా పాల్గొంటూ వస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం 21న విశాఖలో అతి పెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. యోగా ఫర్ వన్ ఎర్త్ – వన్ హెల్త్' నినాదంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పాలన్న ప్రగాఢ లక్ష్యంతో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం. దేశం గర్వపడేలా యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. మన ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి అందరూ పాల్గొనండి. మనం యోగా దినోత్సవంలో కలుద్దాం ...! అంటూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన సందేశాన్ని ఇచ్చారు.

**యోగా పండగ కోసం విశాఖ సాగర తీరం**



**ముస్తాబు**

యోగా పండగ కోసం విశాఖ ఆర్.కె. సాగర తీరం భోగాపురం వరకూ ముస్తాబు అయ్యింది. ప్రధాని నరేంద్ర మోదీ సహా లక్షల మంది హాజరు కానుండటంతో ఆహూతులు అందరినీ ఆకట్టుకునేలా కడలి తీరాన్ని తీర్చిదిద్దు తున్నారు. నగర థీమ్, సెల్ఫీ పాయింట్లతోపాటు సముద్ర జీవుల ప్రాధాన్యం వివరించే బొమ్మలతో కూడళ్లను చూపుతిప్పు కోనివ్వకుండా మారుస్తూ ఉన్నారు. రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకునేలా చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర -2025కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగర తీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువునా పోలీసులు నిఘా పెట్టారు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2,000 కు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్, రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించు కోనున్నారు. ప్రధాని మోదీ యోగాసనాలు వేసే వేదికను ఎస్.పి.జీ. తమ ఆధినంలోకి తీసుకుంది. వేదిక మొత్తం నిఘా నీడలో ఉండే ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా చిన్న అనుమానం ఉన్న.. ట్రాఫిక్ జామ్ అయినా కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఉన్నతాధికారులకు క్షణాల్లో సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే తప్రకటించారు. విశాఖలో 26 కిలో మీటర్లు పరిధిలో 3,19,000 మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## మహిళల స్వయం ఉపాధి కోసం స్వర్ణాంధ్ర సేవలు

### కుట్టుశిక్షణతో మహిళల ఆర్థిక అభివృద్ధి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు చేతివృత్తులు నేర్చుకోవడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చని స్వర్ణాంధ్ర సేవా సంస్థ ముఖ్య నిర్వహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర నైపుణ్య శిక్షణ కేంద్రం హాలులో జరిగిన 78వ బ్యాచ్ కుట్టు శిక్షణ ముగింపు ఉత్సవంలో రాంబాబు మాట్లాడారు మహిళల స్వయం ఉపాధి కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఉచిత రీతిన శిక్షణ అందించటంతో పాటు మెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. శిక్షణానంతరం ఒంటరి మహిళలకు, ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారికి ఇప్పటివరకు సుమారు 500 కుట్టుమిషన్లు బహుకరించా మన్నారు.ఈ కార్యక్రమానికి నైపుణ్య శిక్షణ కేంద్రం ఇంచార్జ్ వీ.జీ.వి.లక్ష్మి అధ్యక్షత వహించారు. నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సుమారు 20వేల మంది మహిళలకు కుట్టు ,మగ్గం, బ్యూటీషియన్, కంప్యూటర్లలో ఉచిత శిక్షణ అందించామన్నారు. స్వర్ణాంధ్రలో శిక్షణ పొందిన అనేకమంది ప్రభుత్వ పాఠశాలలలో కుట్టు అల్లికల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని వేలాదిమంది స్వయం ఉపాధిని పొందుతున్నారన్నారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థినులకు రాంబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు జ్ఞాపికలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ టీచర్ దివ్య ,స్వర్ణాంధ్ర సిబ్బంది మీరాకుమారి,హరికృష్ణ, కొండలరావు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలన్ని సూపర్ మోసాలు...

**తల్లికి వందనం పథకం మోసంతో కూడిన లెక్కల గారడి...**

**మందపల్లి రవికుమార్...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మున్సిపాలిటీ 8 వ వార్డ్ కౌన్సిలర్, ఆర్ టి ఐ యాక్ట్ విభాగ అధ్యక్షులు మందపల్లి రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ తల్లికి వందనం పథకం సూపర్ సిక్స్ లో ఒకటని ఇది సూపర్ సిక్స్ కాదు సూపర్ మోసం అని విమర్శించారు. తల్లికి వందనం పథకంకీ గాను లబ్ధిదారులు 87,41,885 ఉండగా దానికి అయ్యే ఖర్చు 13,112.82 కోట్లు అవుతుందని కానీ కూటమి ప్రభుత్వం లబ్ధిదారులు 67,27,164 గా కుదించి వాటికీ 8,745 కోట్లు కేటాయించి మిగిలిన తల్లులను కోతకు గురి చేసిందని అన్నారు. ఇందులో బీసీలకు 29,82,000, ఎస్సీలకి11,76,000,మైనారిటీ,68,500 ఈ బీసీలు 8,44,000, ఎస్టీలు 4,26,000 మొత్తం 54,96,500 చూపించారు అన్నారు. ఇక్కడ కొసమెరుపు ఏంటంటే ప్రభుత్వం విలేకరుల ముందు చెప్పిన లెక్కలు ప్రకారం 67,27,164 లబ్ధిదారులు ఉండగా లబ్ధిదారులను చూపించిన సంఖ్య 54,94, 500 మాత్రమే లబ్ది చేయకురిందని. మిగిలిన 12,32,664 మంది ఏమయ్యారని మందపల్లి రవి నిలదీశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సైకో అని వర్ణించారని, అయితే ఇప్పుడు అదే పథకానికి 2000 రూపాయలు స్కూల్ మెయింటెనెన్స్ పేరిట కట్ చేయడం, పథకం నుంచి అర్హుల్ని తొలగించిన వారిని పెద్ద సైకోలుగా ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. ప్రారంభంలో ప్రభుత్వం రేషన్ కార్డు ఆధారంగా అర్హత నిర్ధారిస్తాం అని చెప్పి, ఇప్పుడు తీరా చూస్తే సచివాలయాల్లో అర్హుల జాబితాలు పెట్టి, కొత్త షరతులు పెట్టడం ఏమిటని నిలదీశారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. తల్లికి వందనం పథకంలో మిగిలిన 32లక్షలకు పైగా ఉన్న తల్లులకు న్యాయం జరిగే వరకు వైసీపీ తరఫున ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**అంతర్వేది/అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము,అంతర్వేది(గ్రా), సఖినేటిపల్లి(మంశుక్రవారం నాడు ది.20.06.2025 తేదిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు హుండీలు తెరచి లెక్కించగా 87 రోజులకుగాను 25-03-2025 నుండి 20-06-2025)

ప్రధాన ఆలయ హుండిల ద్వారా :- రూ.42,44,077/-
గుర్రలక్క అమ్మవారి హుండీ :- రూ :- 19,824/-
అన్నదానం హుండిల ద్వారా :- రూ. 1,56,590 /-
మొత్తం :-రూ. 44,20,491/- ఆదాయం వచ్చియున్నది. ఈ కార్యక్రమము దేవదాయ శాఖ కోనసీమ జిల్లా డి ఈ ఓ వి. సత్యనారాయణ పర్యవేక్షణలో , స్థానిక ఎంపీటీసీ బైరా నాగరాజు , సర్పంచ్ కొండా జాన్ బాబు మరియు పల్లిపాలెం సర్పంచ్ ఒడుగు శ్రీనివాస్ సమక్షములో ఆలయ సిబ్బంది హుండీలు తెరచి లెక్కించుట జరిగినది. పలు దేశాల విదేశీ కరెన్సీ మరియు వెండి 126 గ్రాముల 40 మిల్లీగ్రాములు వచ్చియున్నది.

## జగ్గంపేట భాష్యం స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గంపేట రావులమ్మ నగర్లోని గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భాష్యం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు యోగ సాధన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగమవ్వాలన్నారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుఅన్నారు. శనివారం కూడా ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ విద్యార్థులుతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి ,మరియు మనీషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు గూర్చి తెలియజేసిన జె సి టి నిషాంతి

**అమలాపురం. జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 20 :** భారతీయ వారసత్వ సంపద అయిన యోగా సనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుస రించడం మన దేశానికి ఎంతో గర్వకారణమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక కలెక్టరేట్ లో పాత్రికేయు ల సమావేశం నిర్వహించి యోగా దినోత్సవ వేడు కల నిర్వహణతీరుతెన్ను లను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి ఒప్పిం చి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించి పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న యోగాసనాలు గూర్చి తెలియజేశారు.యోగ సాధన ద్వారా శారీరకం గా మరింత శక్తి లభిస్తుం దన్నారు యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చెతన్యవంతులు చేసేం దుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయించామన్నారు. శారీరక రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచ రించడం ఉత్తమ మార్గం గా ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు. మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం



ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కృషిచేయాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవనంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. పరిశోధనల్లో తేలిందని, యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుంద న్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకర మైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగా సనాల సాధనే ప్రధాన మన్నారు. భారతదేశ వారసత్వ సాంస్కృతిక సంపదయోగా అన్నారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, వైభవంగా నిర్వ హించేందుకు జిల్లా యం త్రాంగం ఇప్పటికే 4,650 వేదికలలో సుమారు 8 లక్షల మంది పాల్గొని శిక్షకుల ద్వారా యోగా సనాలు వేసేందుకుసిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో స్థానిక కిమ్స్ వైద్యశాల నందు సుమారు 5 వేల మంది తో యోగాసనాలు ఉదయం 7 నుండి 8 గంటల మధ్య వేయిం చడం జరుగు తుంద న్నారు నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే వారికి యోగాసనాలు దివ్య ఔషధం వంటివ న్నారు. ఆరోగ్యకరమైన సుఖమైన సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి భావిత రాలకు వారసులుగా నిలవాలన్నారు ఒక భూమి ఒక ఆరోగ్యం ఇతివృత్తంతో, ఈనెల 21న 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ఉన్నట్లు తెలిపారు నేటి పోటీ ప్రపంచంలో మనకు నియంత్రణ కలిగి ఏకాగ్రతతో శారీరక మానసిక ప్రశాంతత కొరకు అందరూ యోగా అనుసరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలన్న ముఖ్యమంత్రివర్యులు చొరవను అందరూ బలపరచాలన్నారు. ఇ ప్పటికే జిల్లాలో దేవాల య బీచ్ పర్యాటక ప్రాంతాలలో యోగ ఆచరణ కార్యక్రమాలు ప్రతిరోజు ఒక ఇతివృత్తం తో యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు

# కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా 68 కేసులు పరిష్కారం

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 20:** కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా ఇప్పటి వరకు వివిధ రకాలకు సంబంధించిన 68 కేసు లను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయ పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వీటిలో ఉద్యోగ సంబంధిత కేసులు 16 , పాస్పోర్ట్ సంబంధిత కేసులు 3, విదేశాల లోపనుల నిర్వ హణకు సంబంధించి విదేశాలకు వెళ్లి ఇబ్బంది పడిన 7 మందిని తిరిగి స్థాని కంగా రప్పించడం జరిగిందని, ఒకరు పనుల నిమిత్తం వెళ్లి విదేశాలలో చనిపోవడం జరిగిందని భారత రాయబార కార్యాలయం ద్వారా సంప్రదింపులు జరిపి ఆ యొక్క మృతదేహాన్ని స్థానికంగా తీసుకువచ్చి బంధువులకు అప్పగిం చడం జరిగిందన్నారు ఆర్థిక పరిస్థితుల కారణంగా విదేశాలకు పనుల నిమిత్తం వెళ్లి ఇబ్బం దులు ఎదుర్కొంటున్న



7 మంది తిరిగి స్థానికంగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒకరు అగ్ని ప్రమాదంలో చనిపోవడం జరిగిందని, ఆ యొక్క పూర్తిగా కాలిన మృతదేహాన్ని గుర్తించేందుకు డిఎన్ఏ టెస్ట్ రిపోర్టును విదేశానికి పంపేందుకు చర్యలు కొనసాగుతున్నా యని తెలిపారు.స్థాని కంగా ఉన్న ఏజెంట్ల చేతిలో 33 మంది విదేశాలలో ఉద్యో గాలు పొందేందుకు డబ్బులు ఇచ్చి మోస పోయారని తెలిపారు. ఒక్క ఏజెంటు 12 మంది దగ్గర ఉద్యో గాలు ఇప్పిస్తానని మోసపూరిత వాగ్దానాలతో ఒక్కొక్కరీ వద్ద రూ 2 లక్షలు చొప్పున వసూలు చేయడం జరిగిందన్నారు. మరో ఏజెంటు 6 మంది వద్ద ఉద్యోగాల పేరిట సొమ్ములు వసూలు చేసి మోసగిం చారన్నారు. మోసపోయిన వారిలో కొంతమందికి ఇప్పటికే తిరిగి సొమ్ములు ఇప్పించడం జరిగిందని మిగిలిన వారికి సొమ్ములు ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు ఈ యొక్క కేసుల పట్ల సత్వర పరిష్కారానికి ఎప్పటి కప్పుడు చర్యలు తీసు కుంటూ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగం తగు న్యాయం చేకూర్చడం తో పాటుగా 18 విదేశాలలో ఉద్యోగార్డులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు నిబద్ధత అనుమతులు కలిగిన ఏజెన్సీలు ద్వారా అక్కడి ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో నోడల్ అధికారి డిఆర్వో రాజకుమారి, కోఆర్డి నేటర్ జి రమేష్, సిబ్బంది సత్తిబాబు నాగేంద్ర, నాగ సుశీల, సఫియా తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో ఘనంగా రెవెన్యూ డే దినోత్సవ వేడుకలు

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 20:** ప్రభుత్వ శాఖలన్నింటి లోకి రెవెన్యూ శాఖ తల్లి లాంటిదని రెవెన్యూ శాఖ కు 45 రకాల ప్రభుత్వ శాఖలతో నిత్యం అను బంధం ఉంటుందని రాను రాను రెవెన్యూ శాఖకు విశిష్టత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు శుక్రవారం రెండవ రెవె న్యూ డే దినోత్సవ వేడుకలు స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముం దు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని.,238 ఏళ్ల తర్వా త ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహిం చాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు రెవెన్యూ డే ను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు మాదిరిగా నిర్వహించు కోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారా లు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీక రణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని బోర్డు రెవెన్యూ శాఖగా రూపాంతరం చెందింద న్నారు రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగు లను ఆ రోజున సన్మానించుకోవడం జరుగుతుంది రెవెన్యూ రికార్డులు, అడంగల్, 1-బి ప్రభుత్వ, దేవాదా యశాఖ, వక్ఫ్ భూముల వివరాలు డిస్ప్లే చేయ దంతోపాటు సంబంధిత విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చారన్నారు. విధి నిర్వహ ణలో ఉత్తమ విశిష్ట సేవలందించిన 44 మంది ఉద్యోగులకు, కమాండే షన్ ధృవపత్రాలు మెమొం టోలు బహుక రించా రు.18 మంది పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి మాట్లాడుతూ రెవెన్యూ క్రీడలు తో ప్రోత్సహించడం,




రెవెన్యూ కేర్ పేరిట ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం జరుగు తుందన్నారు రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం ప్రజాస్వామ్యంలో రెవి న్యూ శాఖ అత్యంత కీలకమై నదని ప్రతీ రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొం దించుకొని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవె న్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేం దుకు సిద్ధం అవుతుంద న్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎదగాలంటే కీలకమైనది రెవెన్యూశాఖని, అలాగే దేశంలో ఎన్నికలు నిర్వ హిచాలంటే కీలక పాత్ర పోషించేది ఒక్క రెవెన్యూ శాఖే అన్నారు సమాజం లో అన్ని రంగాలలో కీలకమైనది ఒక్క రెవె న్యూ శాఖ అన్నారు. బ్రిటీష్ పాలన కాలంలోనే రెవెన్యూ వ్యవస్థను ఏ ర్పాటు చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్ కాలం నుంచి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యూశాఖ సేవలు ఎంతో కీలక మన్నారు. రెవెన్యూ దినోత్స వం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు బ్రిటీష్ పాలనకు ముందే మనదేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని అన్నారు. ఆనాటి నుంచి నేటివరకు ప్రజాపరిపాల నలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా పనిచేస్తోందని వివరిం చారు. డిఆర్ఓ రాజకు మారి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల విధులు బాధ్యతలు గుర్తు చేసేందుకు రెవిన్యూ సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేం దుకే రెవెన్యూ దినోత్స వాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలి పారు.. భూ పరిపాలన చరిత్ర రాజ్యాల కాలం నాటిదని ఆ రోజుల్లో భూమి ఆదాయం ప్రధాన ఆదాయ వనరుగా ఉండి భూమి రికార్డులను తయారుచేసి నిర్వహించే వారన్నారు ప్రస్తుత వ్యవస్థ మొఘలుల కాలం నుండి ఉద్భవిం చిందనీ బ్రిటిష్ పాలనలో దాని శాస్త్రీయ రూపాన్ని చేరుకుందన్నారు.బ్రిటిష్ పాలనలో రెవెన్యూ శాఖ పరిపాలనకు కేంద్రబిం దువుగా ఉండేద న్నారు. అసాధారణ అధికారాలు కలిగిన రెవెన్యూ బోర్డు దీనిని నిర్వహించేద న్నారు. కలెక్టర్ జిల్లాలో వాస్తవిక చక్రవర్తిగా ఉండేవారన్నారు. పలువురు రెవెన్యూ ఉద్యోగులు ప్రసంగిస్తూ రెవెన్యూ ఉద్యోగులు ప్రజాభిముఖ పాలన, సత్వర స్పందన వంటి విలువలనుసరించి పని చేయాలన్నారు ప్రజ ల సహకారంతో ప్రజా హితార్థ సేవలు అందిం చాలని పరస్పర విశ్వాసం కలిగించేందుకు ప్రతి కార్యాచరణల్లో పారద ర్శకతను పాటించడం, పూర్తి బాధ్యతాభావంతో ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కార ప్రయత్నం చేయడం ముఖ్యమన్నారు అదే సమయంలో పౌరులకు అందించాల్సిన సేవలను ముందస్తుగా, చురుకైన దృష్టితో, బాధ్యతాయు తంగా అందించదానికి ప్రణాళిక తో సమర్థవం తంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం రెవెన్యూ పై ఉంచిన నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఉద్యోగులు సమగ్రంగా, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయగలిగితేనే ఈ వేడుకలు సార్థకం అవు తాయన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి జి మమ్మీ, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, రెవెన్యూ శాఖ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు తాసిల్దార్లు వికాస జిల్లా మేనేజర్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

# కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న కరుటూరి నరసింహారావు

కొత్తపేట జూన్ 20. విశ్వం వాయిస్ న్యూస్.ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న కరుటూరి మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని శుక్రవారం నాడు కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామ మాజీ సర్పంచ్ వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరుటూరి నరసింహారావు దర్శించుకున్నారు అమ్మవారి పెద్ద గుడి 40వ వార్షికోత్సవాన్ని






పురస్కరించుకుని అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన నరసింహారావుకు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగొట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్సలో ఉన్న కోట విజయరాజును పరామర్శించిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు




**అంబాజీపేట ‌ విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజి ఎం.పి.టి.సి సభ్యుడు కోట విజయరాజు , బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైకాపా పార్టీ స్థాపించినప్పటి నుంచి ఆయన పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తూ, పార్టీ శ్రేణుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. శుక్రవారం ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్సీపీ నేతలు ఆసుపత్రికి వెళ్లి వ్యక్తిగతంగా పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పి . గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కోసం కోట విజయరాజు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, “ఇలాంటి నేతలు తిరిగి త్వరగా కోలుకొని మళ్లీ పార్టీ సేవలో చేరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం” అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, ఎం.పి.పి దొమ్మేటి వెంకటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, ప్రముఖ నాయకులు మద్దింశెట్టి మల్లిబాబు, పిల్లి రమేష్, రాయుడు షణ్ముఖ్, మట్టపర్తి హరి, యల్లమల్లి జైబాబు, కుసుమ ఆనందరాజు, గోసంగి కుమార్ స్వామి, కాంద్రేగుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** శ్రీ కనక దుర్గాఅమ్మవారిని దర్శించుకున్న కరుటూరి మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని శుక్రవారం నాడు కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామ మాజీ సర్పంచ్.వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరుటూరి నరసింహారావు దర్శించుకున్నారు అమ్మవారి ఆలయం 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన నరసింహారావుకు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగొట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి గోత్ర నామాలతో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలతో అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు

## టి బి బాధితులకు ఫుడ్ కిట్లు పంపిణీ.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల పల్లిపాలెం ఏరియాలో శుక్రవారం అడిషనల్ డిఎంహెచ్వో భరత లక్ష్మి ఆధ్వర్యంలో టిబి వ్యాధి నివారణలో భాగంగా గ్రామంలో ప్రజలకు టిబి టెస్టులు నిర్వహించడం జరిగింది. టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఫుడ్ కిట్ పంపిణీ చేయడం జరిగింది .అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, ఎం ఎల్ హెచ్ పి రాపాక సౌమ్య, నల్లి విజయ కుమారి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## కోనసీమ తిరుమల దర్శనానికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆహ్వానించిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 20.విశ్వం వాయిస్ న్యూస్.** నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా, భక్తజన సందోహంతో అలరారుతున్న వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆహ్వానించారు.స్పీకర్ స్వగృహంలో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అయ్యన్నపాత్రుడికి ఎమ్మెల్యే బండారు అందజేశారు.

## యోగా దినోత్సవం సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు,కార్యకర్తలు అందరూ పాల్గొనండి



**కొత్తపేట జూన్ 20.విశ్వం వాయిస్ న్యూస్.** శనివారం ఉదయం కొత్తపేట నియోజకవర్గంలో గ్రామం లేదా మండలంలో నిర్వహిస్తున్న యోగా సమ్మేళనంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన వలసిందిగా కోరుతున్నాను అని బండారు సత్యానందరావు
ఎమ్మెల్యే కొత్తపేట తెలియజేశారు.

## గూటం లక్ష్మమ్మ పార్ధవదేహానికి పూలమాలేసి నివాళులర్పించిన పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్:** పి గన్నవరం నియోజకవర్గ ఎన్టీటివి రిపోర్టర్ గూటం శ్రీనివాసరావు మాతృమూర్తి గూటం లక్ష్మమ్మ స్వర్గస్తులవడంతో బెల్లంపూడిలోఆయన స్వగృహం నందు ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సభ్యులు పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు గూటం రవికుమార్.గూటం శ్రీనివాస్కకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## మండల వ్యవసాయ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

స్వర్ణరకం బదులుగా ఎంటియు 1318 సాగు విస్తీర్ణం పెంచాలి

పొలం గట్లు వెడల్పు చేసి కూరగాయలను పండించాలి

ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలి

మండల వ్యవసాయ అధికారితో ఎరువులు,పురుగుమందుల డీలర్లు భేటీ



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** మండల కేంద్రమైన రాయవరంలో కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రం,ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో తెలిపారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మండలంలో రైతులు స్వర్ణ రకం బదులుగా ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుని రైతులకు మంచి దిగుబడి ఇచ్చేలా ఎంటియు1318 రకం సాగు విస్తీర్ణం పెంచే విధంగా ప్రోత్సహించాలని, పొలంగట్లు ను వెడల్పు చేసి వారి మపంటలతో పాటు ప్రత్యామ్నాయంగా కూరగాయలు లేదా పండ్ల మొక్కలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా రైతులు సేంద్రియ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారన్నారు. ఈ అంశాలను మండలంలో అమలు చేయడానికి కార్యాచరణ రూపొందించడానికి అవకాశాలను గూర్చి సిబ్బందితో చర్చించారని,తదుపరి కార్యాచరణ గూర్చి మరొక సమావేశం నిర్వహించ బడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కె. బాబురావు, ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ ఏపీవో సుధారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.శివశంకర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

లి ఎరువులు పురుగుమందుల డీలర్లతో సమావేశం

మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ సిబ్బందితో సమావేశం అనంతరం రాయవరం మండలం ఎరువులు,పురుగుమందుల డీలర్లతో భేటీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాయవరం మండలంలో రైతులకు అందుబాటులో ఉన్న ఎరువులు పురుగుమందుల వివరాలు, వాటి లభ్యత పనితనం గూర్చి చర్చించారు

# రామచంద్రపురంలో భారత చైతన్య పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్** :-రామచంద్రపురం పట్టణం యాదవల వీధిలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలు కోనసీమ జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు మరియు రామచంద్రపురం అసంబ్లీ నియోజకవర్గం బీసీవై పార్టీ ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మా ఆది నాయకుడు పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు బట్టలు, ఆహారం అందించడం జరిగిందని, అలానే రోజే కాకుండా రాబోయే రోజులలో అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.అలానే వెనుకబడిన వర్గాలు అన్ని ఐక్యమత్యంతో ఉండాలని,అలానే తమ ఉనికిని నిరూపించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధులై ఉండాలని కోరారు.ఉత్తర ప్రదేశ్,బీహార్ రాష్ట్రాలను ఉదహరిస్తూ అక్కడ యాదవులుతో సహా ఇతర వెనుకబడిన వర్గాలు అనేక రంగాలలో చాలా సురుకుగా వ్యవహరిస్తూ, ఆయా రాష్ట్రాలకు చుక్కానిగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు.అలాంటి చైతన్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా తీసుకు రావడానికి అందరూ సహకరించాలన్నారు.అవి అన్ని జరగాలి అంటే బోడే రామచంద్ర యాదవ్ లాంటి లీడర్



మనకు ఎంతో అవసరం అని, అందుకే మనం అయనతో కలిసి ముందుకు నడవాలని కోరుతూ, ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సంఖ్య పరంగా వెనుకబడిన వర్గాలను ఏ రాజకీయ పార్టీ కూడా విస్మరించ లేని,బలమైన వర్గంగా అవతరించి, అందుకు తగ్గ ఫలాలు చేకూరడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగులు అందరూ తమ బలిమిని నిరూపించడానికి రాబోయే గ్రామపంచాయితీ ఎన్నికలను బరిగా భావించాలని ఉద్బోధించారు.బోడే రామచంద్రయాదవ్ పుట్టిన రోజు వేడుకలు ద్వారా ఈ ప్రయత్నానికి తగిన స్ఫూర్తిని ప్రేరణను అందిస్తాయి అని శ్రీనివాస్ యాదవ్ అభిప్రాయ పడ్డారు.అలానే రామచంద్రపురం నియోజకవర్గ శ్రీకృష్ణయాదవ్ సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్ ఈ మాట్లాడుతూ తన సామాజిక వర్గానికి పార్టీ పరంగా వెనుక బడిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న బర్ల శ్రీనివాస్ యాదవ్ కు బడుగు బలహీన వర్గాలు వారు సహకరించి అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు. సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించనిదే బడుగులు రాజకీయ హక్కులను అనుభవించలేరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీకృష్ణ యాదవ సంఘం సమన్వయ కర్త అమజాల శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో పట్టణ అధ్యక్షుడు కిలారపు బద్రి నాద్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ ట్రెజరర్ మట్టా మహేష్ యాదవ్ మన్ని వీరభద్రరావు యాదవ్ సెక్రటరీ అడపా రామకృష్ణ యాదవ్ మరియు రామచంద్రపురం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ కానుబోయిన వీరబాబు యాదవ్ ఆవాల శ్రీను యాదవ్. పితల తాతాజీ యాదవ్ మల్లిపూడి రామకృష్ణ యాదవ్,బర్ల వెంకట రమణ మరియు పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు పాలొగొన్నారు.

# రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలకు తహసిల్దార్ తేజేశ్వరరావుకు ప్రశంసపత్రం...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి లు మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు కు ప్రశంస పత్రం అందజేశారు. జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టరేట్ లో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు మండపేట తహశీల్దార్ పి. తేజేశ్వర రావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పి. కళ్యాణి లకు ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం మండపేట తహశీల్దార్ వారి కార్యాలయం లో తహశీల్దార్ తేజేశ్వరరావు అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రెవె న్యూ వ్యవస్థలో నిత్యం ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 1434 వ ఫసలీ (రెవెన్యూ సంవత్సరం) నడుస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఎన్నికలు, తుఫానులు, వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర సేవల్లో రెవెన్యూ



శాఖ పాత్ర ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ. మెహర్ బాబా ఆద్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులుచే రెవెన్యూ దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రెవెన్యూ శాఖలో సుమారు 30 ఏళ్లు పైబడి పనిచేసి వేములపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా పదవీ విరమణ పొందిన వాడ్రేవు రామచంద్రరావు ను సత్కరించారు. నీటి తీరువా వసూళ్లలో ఎక్కువ శాతం వసూళ్లు చేసిన ఏడిద గ్రామ రెవెన్యూ అధికారి జి.దుర్గారావు, వెలగతోడు గ్రామ రెవెన్యూ అధికారీ శ్రీనివాసు, పాలతోడు గ్రామ రెవెన్యూ అధికారి కె.నరసింహమూర్తి లను సత్కరించారు. రెవెన్యూ సర్వే శాఖలకు సంబంధించిన క్విజ్ పోటీలలో జిల్లాలో మండపేట మండలం కు ప్రథమ స్థానం వచ్చిన సందర్భంగా తహశీల్దార్ తేజేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ , కపిలేశ్వరపురం తహశీల్దార్ జి. శ్రీనివాస్ రీ సర్వే డి. టి.పి. కళ్యాణి , మండల సర్వేయర్ సి.హెచ్. సుజాత , తాపేశ్వరం గ్రామ రెవెన్యూ అధికారి పి.విజయ రాజు, అర్తమూరు గ్రామ రెవెన్యూ అధికారి, కె. రవి కుమార్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి. ఎ. మెహర్ బాబా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. వాసంతి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ మేకా శ్రీనివాస రావు, సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకుకులు, గ్రామ సర్వేయర్ లు పాల్గొన్నారు.

# నేరచరిత్రకు కేరాఫ్ అడ్రస్ వైస్ జగన్...

## టీడీపీ స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరాలను ప్రోత్సహించడం రాష్ట్ర భవిష్యత్తుకు చీకటి రోజులని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు. కుప్పంలో వైసిపి నాయకుడు భరత్ గుండాలను ప్రోత్సహిస్తూ మహిళపై దాడి చేయించడం చాలా దుర్మార్గమన్నారు. చంపండి.. నరకండి.. చట్టాన్ని ఉల్లంఘిం చండి.. అనే మాటలు మాజీ సీఎం జగన్ నోటి ద్వారా రావడం నేర చరిత్రకు కేరాఫ్ గా జగన్మోహన్ రెడ్డి అని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు హత్యలు జరిగాయి అంటూ జగన్ పై ధ్వజమెత్తారు. జగన్ దుష్ట పాలన నుంచి విముక్తి పొందడానికి రాష్ట్ర ప్రజలు కూటమికి పట్టం కట్టి 11 సీట్లతో జగన్ ను ఇంటికి సాగనంపారని ఎద్దేవా చేశారు. అయినా ఎందుకు ఓడిపోయామని ఆలోచన చేసుకోవడం లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను ఉపయోగించి ఎంతో మందిపై అక్రమంగా కేసులు నేరాలు చేశారని రౌడీలను సమీక రించుకొని ప్రతి నియోజకవర్గంలో




కూడా భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాజీ సీఎం జగన్ మాట్లాడడం సబబు కాదన్నారు. రప్ప రప్ప.. నరుకుతామన్న ఫ్లెక్సీని ఖండించాల్సింది పోయి సంతోషమని చెప్పారంటే హింసను ప్రేరేపించడం కాదా అని సూటిగా ప్రశ్నించారు. భయపెట్టి పబ్బం గడుపుకోవాలని, భయపెట్టి రాజకీయం చేయాలని జగన్ చూస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా హౌస్ అరెస్టులు చేశారు. అధికారం లేనప్పుడు ప్రజలు భయపడితే మనము ఏమైనా సాధించవచ్చు అని రౌడీలను తయారు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ మాటలు పూర్తిగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన అన్నారు. శవ రాజకీయాలు చేస్తూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటన కారణంగా రెండు నిండు ప్రాణాలు పోతే వారిని పట్టించుకోక పోవడానికి బట్టి చూస్తే రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఎంత ప్రేమ ఉన్నదో విధితమవుతుందన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని టీడీపీ తరపున సంతాపం తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. కుప్పంలో ఒక వైసీపీ గుండా కత్తితో మహిళపై దాడి చేయడం చాలా దుర్మార్గమైన విషయమని వీటికి స్థానిక వైసీపీ నాయకుడు భరత ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి అరాచకాలు కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు సాగనివ్వరని అన్నారు. చంద్రబాబు చట్టాన్ని గౌరవిస్తారని, చట్టం తన పని తాను చేసుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకుడు మహమ్మద్ సలీం పాల్గొన్నారు.

## రామచంద్రపురం రెవిన్యూ అధికారులుకు అవార్డులు పలువురుకి కలెక్టర్ చేతులు మీదగా అందజేత

రెవిన్యూ వ్యవస్థ ఏర్పడి 258 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రం లోని అన్ని జిల్లా, డివిజన్,మండల కేంద్రాలు మరియు గ్రామాల స్థాయిలలో రెవిన్యూ డే జరపాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు నేపథ్యంలో ఉత్తమ సేవలు




అందించిన రెవిన్యూ ఉద్యగుల అవార్డ్స్ కార్యక్రమం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గోదావరి భవన్ నందు రెవిన్యూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ మహేష్ కుమార్ ఐఏఎస్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లాలో పలు గ్రామాల రెవిన్యూ అధికారులుకు అవార్డులు అందజేశారు. అందులో భాగంగా రామచంద్రపురం మండల తహసీల్దార్ బండి మృత్యాంజయరావు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ వాసంశెట్టి సత్య దేవ్ ప్రసాద్ మరియు రామచంద్రపురం పట్టణం విఆర్ఓ మద్దాల బాపూజీ ఉత్తమ రెవిన్యూ ఎంప్లాయ్ జిల్లా స్థాయి అవార్డులు పొందడం జరిగింది.వీరిని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియచేసారు.

## భారతీయ జనతా పార్టీ అందిస్తున్న సంక్షేమం,సుపరిపాలనపై కరపత్రిక

11 సంవత్సరాల అధికారంలో పలు సంస్కరణలు

మండలంలో బిజెపి శ్రేణుల ప్రచారాలు



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రమైన రాయవరంలో శుక్రవారం "వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ సుపరిపాలన" కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు ఆధ్వర్యంలో,రాయవరం మండల శాఖ బిజెపి అధ్యక్షులు శాకా దుర్గా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన ఈ 11 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి దేశ రక్షణ, రైతుల సంక్షేమం,పర్యావరణ పరిరక్షణ,సుస్థిర అభివృద్ధి, సుపరిపాలన వంటి పలు అంశాలపై కరపత్రిక ను ముద్రించి,రాయవరం గ్రామంలో కరపత్రికలను పంచుతూ వివరించారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బిజెపి నాయకులు నిమ్మకాయల సాయిరాం ప్రసాద్,అంగర జనార్ధన స్వామి, కరుటూరి శ్రీనివాస్,శాకా ధనుంజయ,అబ్బిరెడ్డి శాంతారావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# యోగా మన ఆరోగ్యానికి సంజీవని: డా. చప్పిడి

**కాకినాడరూరల్ , విశ్వం వాయిస్ న్యూస్:** కరప మండలం నడకుదురు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ విభాగం, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు, ఎస్. ఎల్. సి. సి మెంబెర్ అలై మద్దా వికాష్ అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా గురువు పెంకే లోవరాజు సారథ్యంలో గ్రామ ప్రజలకు యోగా పై అవగాహన, యోగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు విశిష్ట అతిథిగా సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ అలై వనుం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ క్లబ్స్ ఇన్నర్ విల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సంజీవని వంటిదని ప్రతిరోజు క్రమం తప్పకుండా ఒక



గంట యోగా చేసినట్లయితే హాస్పిటల్ చుట్టూ తిరిగే అవసరం ఉండదని అన్నారు అలాగే ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ వస్తున్న సందర్భంగా సుమారు 5 లక్షల మంది ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఇది ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని అన్నారు . గవర్నర్ గోవిందరాజు ఎస్.ఎమ్.టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో అనేక ఒత్తిడిల కారణంగా ఊబకాయం బీపీ షుగర్ వంటి వ్యాధులు వస్తున్నాయని యోగతో వాటిని దూరంగా ఉంచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు లోవరాజు యోగా ఆసనాలను వివరించి వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి సభ్యులచే యోగాసనాలు వేయించడం జరిగింది. అనంతరం ఎన్నో సంవత్సరాలనుండి యోగా లో శిక్షణ ఇస్తున్న యోగా గురువు లోవరాజును ముఖ్య అతిధులు క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డిస్టిక్ చైర్పర్సన్ అలై వనం ఉపేంద్రనాథ్, అలై కుమార్, అలై సి. హెచ్ గణేష్ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జూన్ 20వ తేదీ రెవెన్యూ డే గా ప్రభుత్వం ప్రకటించడంతో కాకినాడ జిల్లా జగ్గంపేటలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మరియు ఇన్చార్జి తాసిల్దార్ పార్థసారధి ఆధ్వర్యంలో రెవెన్యూ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన రిటైర్డ్ వీఆర్వోలను పూలమాలలు, శాలు వాళ్లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వడ్డీ శ్రీనివాస్ రావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## నాలుగు మండలాల ప్రజలకు ఆధార్ మేగా క్యాంపులు ప్రారంభం- చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఐఏఎస్



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారి ఆధ్వర్యంలో జూన్ 24వ తేదీ మంగళవారం నుండి మూడు రోజులపాటు ప్రత్యేక ఆధార్ మేగా క్యాంపులు నిర్వహించబడనున్నాయి. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశం పీవీటీజీ కమ్యూనిటీలలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కల్పించటం, 100 శాతం నమోదుతో ఆధార్ సంతృప్తి స్థాయికి తీసుకురావడమే.

ఈ క్యాంపులో చింతూరు, యటపాక, కూనవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని గ్రామాలకు చెందిన ఆధార్ లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ మరియ ఆధార్ అప్డేట్ సేవలు వంటి సేవలు ఈ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి.”సూచించారు.

ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గారు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయం బాధ్యతలు అప్పగించబడినట్లు తెలిపారు. వారు గ్రామస్తులకు ఈ క్యాంపుల గురించి అవగాహన కలిపించి, ఆధార్ లేని వారు తప్పక క్యాంపుకు హాజరుకావలసిందిగా సూచించారు. ఆధార్ లేని వారు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలు మరియు అవసరమైన ఆధారాలు క్యాంప్‌కు తీసుకురావలసి ఉంటుంది. ఈ క్యాంప్‌కి హాజరయ్యే ప్రతి ఒక పివిటిజి వారు డొమెసైల్ ప్రూఫ్ మరియు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలి దరఖాస్తు ఫారాలు ఐటిడిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. మరియు ఇటీవల పీఎం జన్మన్, ప్రాధాన్య గిరిజన అభివృద్ధి కార్యక్రమాల కింద ఆధార్ ఉండటం అవసరమైనదిగా ప్రభుత్వం నొక్కి చెబుతోందని, అందువల్ల ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాలకు దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ అపూర్వ భరత్ గారు ఐ ఏ ఎస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంఘ సంస్కర్తలు సహకరించాలని కోరడమైనది. ఈ మేగా క్యాంపులకు అవసరమైన సమన్వయం మరియు పర్యవేక్షణ బాధ్యతలను ఐటిడిఏ అధికారులు మరియు పిఎంయు (పి ఏం యూ) సిబ్బంది నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపులు ప్రజలందరికీ ఉపయోగపడేలా, అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## పోలీసు స్టేషన్ లో పడిపోయిన మహిళ మానవత్వంతో ఆదుకున్న ఎస్ఐ సునీత

**కరప, విశ్వంవాయిస్ న్యూస్ :** మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికను ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు కిడ్నాప్ చేశాడు. శుక్రవారంతో 13 రోజులైంది .ఇంతవరకు బాలిక ఆచూకీ లేదు. దీంతో ఆమె తల్లి ఆ రోజు నుంచి ఇప్పటివరకు ఆహారం ముట్టుకోలేదు. కేవలం మంచినీరు, ద్రవపదార్థాలు తీసుకుంటోంది. ప్రతిరోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు వచ్చి తన కూతురు గురించి అడుగుతోంది. శుక్రవారం ఇలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చింది. కుర్చీలో కూర్చునే హఠాత్తుగా కింద పడిపోయింది. అదే సమయానికి అక్కడున్న కొందరు మీడియా ప్రతినిధులు వీడియో తీస్తుండగా ఏఎస్ఐ వారిపై చిందులు తొక్కారు. లోపల వేస్తానని హెచ్చరించారు. స్పృహతప్పి పడిపోయిన మహిళ గురించి పట్టించుకోకుండా మీడియాపై కేకలు వేస్తుండడంతో వారు ఆయనను ప్రశ్నించారు. అదే సమయానికి అక్కడికి వచ్చిన ఎస్సై తోట సునీత మానవత్వాన్ని ప్రదర్శించారు. కింద పడిపోయిన యువతికి మంచినీరు పట్టించి వెంటనే ఆటో తీసుకొచ్చి వేలంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస నాయక్ ఆమెకు ఇంజక్షన్లు ఇచ్చి సిలైన్ పెట్టారు. ఆహారం తీసుకోకపోవడంతో సీరియస్ అయిందని వెల్లడించారు.ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. 13 రోజులుగా కుమార్తె కనపడక తిండి తినకపోవడంతో తన భార్య పరిస్థితి ఇలా అయిందని, చనిపోతుందన్న భయం ఏర్పడిందని ఆమె భర్త గోవిందు తెలిపారు .13 రోజులుగా బాలిక ఆచూకీ కనుగొనలేకపో



యారంటూ పోలీసులపై గ్రామస్తులు మండిపడుతున్నారు. మానవత్వంతో వ్యవహరించాల్సిన ఏఎస్ఐ కుమార్తె ఆచూకీ అడిగేందుకు స్టేషన్ కు వచ్చే వారిని ,ఫోటో తీసేందుకు వచ్చిన వారిపై కేకలు వేయడం, బయటికి పొమ్మని హెచ్చరించడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. కరప పోలీసులకు మంచి పేరుంది. స్టేషన్ ఏర్పడినప్పటి నుంచి ఇలాంటి ఏఎస్ఐ ను చూడలేదని గ్రామస్తులు చెబుతున్నారు .ఏఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్ ఐ సునీత మానవత్వం తో సకాలంలో ఆమెకు వైద్యం అందిందని అక్కడ ఉన్నవారు ఎస్ ఐ ను అభినందించారు. బాలిక ఆచూకీ కోసం చర్యలు వేగవంతం చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఆమె తల్లి చనిపోక ముందే కుమార్తెను తీసుకొచ్చే ఏర్పాటు చేయాలని కుటుంబీకులు ప్రార్థిస్తున్నారు.

## యువకుడి ఆత్మహత్య నుంచి రక్షించిన పోలీసులు

**జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు**

**కాకినాడజిల్లా ,తుని, విశ్వం వాయిస్ న్యూస్:** తుని పట్టణంలోని ఒక ప్రాంతం నుంచి మహ్మద్ ఇస్మాయిల్ అనే యువకుడు డైరెక్ట్ జిల్లా ఎస్పీకి గురువారం ఫోన్ చేశాడు తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా అని చెప్పి ఫోన్ పెట్టేసాడు...మరుక్షణమే ఎస్పీ నుంచి తుని పోలీసులకు సమాచారం వచ్చింది...అప్రమత్తమైన తుని పోలీసులు యువకుడి నంబర్ ట్రాక్ చేయాలని చూశారు...కానీ లొకేషన్ రాలేదు...దీంతో ఆ నంబర్ కి అటాచ్ అయిన మరో నంబర్ కి ట్రాక్ చేయగా అది యువకుడి తమ్ముడిది... లొకేషన్ దొరికింది.. తుని టౌన్ సీఐ గీతా రామకృష్ణ, ఎస్ఐ విజయ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు...అప్పటికే యువకుడు మద్యం ఎదురుగా పెట్టుకొని బ్లేడు తో రెండు మూడు చోట్ల గాయాలు చేసుకున్నాడు..తక్షణమే ఆ ప్రయత్నాన్ని ఆపిన పోలీసులు యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు... ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు... లవ్ ఫెయిల్యూర్ కారణంగా తాను చనిపోవాలి అనుకున్నా అని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకోవాలి అనుకున్నా అని ఇస్మాయిల్ పోలీసులకు తెలిపాడు.. ఎస్పీ బిందు మాధవ్ నుంచి ఫోన్ వచ్చిన దగ్గర నుంచి యువకుడి ప్రాణాలు పది నిమిషాలు లోపే వెళ్ళి కాపాడారు.

## రక్తదాత.... మరో విధాత

**రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం**

**కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** పుట్టినరోజు వేడుకలు అంటే హంగు ఆర్భాటాలు కాదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, అటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ముమ్మిడి బుజ్జికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలం రేపూరు గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు ముమ్మిడి బుజ్జి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే నానాజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ విజయానికి బుజ్జి ఎంతో కృషి చేశారని, అలాగే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేశారు. అనంతరం అక్కడ రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.రక్తదాన శిబిరంలో మహిళలు కూడా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు,అభిమానులు,రక్తదాతలు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళ నారా భువనేశ్వరి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళా లోకానికి నారా భువనేశ్వరి ఆదర్శంగా నిలిచారని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి,ఫౌండేషన్ ప్రత్తిపాడు అధ్యక్షులు కడప జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాలలో నారా భువనేశ్వరి పేరు మీద ప్రత్యేక పూజలు మరియు సర్వమత ప్రార్ధనలు జరిగినాయి. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు జిల్లా మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ భారీ ఎత్తున కేక్ కట్ చేసి పేదలకు లడ్డూలు పంపిణీ చేశారు. అనంతరం కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ మహిళా అధ్యక్షురాలు మరియు అడపా జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్, పలివెల లక్ష్మి రాజ్ ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 1120 రోజు పేదలకు భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పర్చిన 200 ఐదు కేజీల బియ్యం బస్తాలు, చీరలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర



అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ నారా భువనేశ్వరికి రాష్ట్ర కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా వివిధ సేవా కార్యక్రమాలు జరిగాయన్నారు. చంద్రబాబునాయుడు కొన్ని శక్తులు వల్ల లేనిపోని కేసులలో జైలు పాలైనప్పుడు భువనేశ్వరి ధైర్యంగా పోరాడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు బయటకు రావడంలో ఆవిడ కృషి వెలకట్టలేనిదన్నారు. అదే విధముగా ఇటు వ్యాపార సంస్థలో ఇటు గృహిణిగా ఇటు రాజకీయంలో భర్తకు తోడుగా అనేక విధాలుగా రాణిస్తున్న భువనేశ్వరి మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ అడపా జగదీష్ క్రరీ వీరబాబు ఎం సలీం చంద్రశేఖర్ భారీ ఎత్తున మహిళా మణులు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ టి క్యాంపస్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్


**పనులు వేగవంతం చేయాలని సూచన**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్( ఐ.ఐ.ఎఫ్ టి) క్యాంపస్ నిర్మాణ పనులను శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన సంబంధిత అధికారులు, గుత్తేదారుతో కలిసి క్యాంపస్ లో నిర్మాణంలో ఉన్న తరగతి గదులు , హాస్టల్ భవనాలు, ల్యాబ్ తో పాటు ఇతర విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై పనులు పురోగతిపై చర్చించి నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ. 229.81 కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకుండా తాత్సారం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కేవలం 20 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. ఈ దశలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత తాను వ్యక్తిగతంగా దీనిపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించ డంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడంతో ఏడాదిలోనే 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం పలుమార్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, సంబంధిత శాఖ అధికారులను కలిసి ఒత్తిడి చేయగా కేంద్రం ఇటీవల రూ. 25 కోట్లు విడుదల చేసిందన్నారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనుల్లో వేగం పెంచి క్యాంపస్ ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల పెండింగ్ నిధుల కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. క్యాంపస్ నిర్మాణానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని, మారుతున్న కాలానుగుణంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కేఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి ఇతర అధికారులతో కలిసి తోట సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమా వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైనదన్నారు. ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాలను తీర్చే విధంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో అందించాలన్నారు. పేద, సామాన్య ప్రజలకు అత్యంత చేరువగా రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బందికి సంబంధించి తన దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ..గత 2024 నుంచి జూన్ 20న రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. భూమి ఉన్నంతవరకు రెవెన్యూ శాఖ ఉంటుందని, పుట్టుక దగ్గర నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తుందన్నారు. స్వాతం




త్రం రాకముందు 1786 జూన్ 20న బ్రిటిష్ పాలకులు బోర్డ్ ఆఫ్ రెవెన్యూను ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా అంది స్తున్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ శాఖలో జరిగిన మార్పులకు అనుగుణంగా వివిధ నూతన అంశాలు, చట్టాలపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.త్రీనాథ్ రావు, జిల్లా ఏపీజీఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.జగన్నాథం, వీఆర్వో అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నారావు, జిల్లా వీఆర్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బులు, జిల్లా ఆఫీస్ సబార్డినేట్ అసోసియేషన్ ప్రెసి డెంట్ ఎస్.చినపాపారావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్, వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ దలచిన అధికారులు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం నీ పురస్కరించుకొని ఈరోజు చింతూరు ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నీ ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఐటీడీఏ పీవో ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని అలాగే యువత,ప్రజా ప్రతినిధులు,మీడియా, స్వచ్ఛంద సంస్థలు వారు అందరూ ఈ యోగా దినోత్సవం నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కార్8ఎంచుకొని ఈరోజు ఉదయం 8గంటలనుండి స్థానిక చింతూరు ఏ పి ఆర్ పాఠశాల ప్రాంగణం లో చేస్తున్న ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఏ పరిధిలో గల ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేద్దాం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ )చింతూరు ముఖ్య నాయకులు సమావేశం శ్యామల వెంకటరెడ్డి భవనంలో రవ్వ వీరమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి కార్మికులందరూ కూడా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో మూడవసారి బిజెపి కేంద్రంలో అధికారంలో వచ్చిన తర్వాత కార్మికులు చట్టాలన్ని కూడా రద్దు చేయాలని ఆయనకి అనుకూలంగా మార్చుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు ఆరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేస్తే కార్మికు చట్టాలు హక్కు లు ఆరోజు సాధించుకోవడం జరిగింది.. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయాలి కార్మికు హక్కులన్నీ కూడా రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కొడ్ తీసుకురావడం జరుగుతుంది అదే నాలుగు లేబర్ కోడ్ లు మాత్రం తీసుకొస్తే కార్మిక హక్కులన్నీ కూడా రద్దైపోతే అన్నారు కార్మికులా వ్యతిరేక విధానాలను తీపి కొట్టడానికి జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలన్నీ కూడా ఇవ్వడం జరిగింది అది ఏదో ఒకటి కూడా కార్మికులకి అనుకూలంగా లేనందున రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మికులకి అందరికీ మోసం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్. మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. చింత రాంబాబు. తెపల లక్ష్మయ్య. జయలక్ష్మి. సుశీల. మడకం శ్రీదేవి. లక్ష్మి. రాములమ్మ. చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు

## రేపాక ఆశ్రమ పాఠశాలలో పుస్తకాలు, బ్యాగులు పంపిణీ




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం,రేపాక గ్రామంలో ఆశ్రమ పాఠశాల నందు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనది కావునఈరోజు విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీకార్యక్రమం జరిగినది. ప్రధానోపాధ్యాయులు పాయం రాజారావు మాట్లాడుతూ ఈ నూతన విద్యా సంవత్సరంలో , విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, తమ విద్యా లక్ష్యాల వైపు ముందుకు సాగాలని, బాగా చదువుకోవాలని తెలిపారు. అలాగే ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని, పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దార్కుర్ సర్పంచ్ నాగమణి విద్యా కమిటీ చైర్మన్ మరియు హాస్టల్ వార్డెన్, ప్రధానోపాధ్యాయులు వారి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఐటిడిఏ పరిధిలో

## ఆధార్ మేగా క్యాంపులు ప్రారంభం

## లిఐటీడీఏ పీవో అపూర్వ భరత్ వెల్లడి



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గారి ఆధ్వర్యంలో జూ న్ 24వ తేదీ మంగళవారం నుండి మూడు రోజులపాటు ప్రత్యేక ఆధార్ మేగా క్యాంపులు నిర్వహించబడనున్నాయి. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశం పీవీటీజీ కమ్యూనిటీలలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కల్పించటం, 100 శాతం నమోదుతో ఆధార్ సంతృప్తి స్థాయికి తీసుకురావడమే. ఈ క్యాంపులో చింతూరు, యటపాక, కునవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని గ్రామాలకు చెందిన ఆధార్ లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ మరియ ఆధార్ అప్డేట్ సేవలు వంటి సేవలు ఈ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి."సూచించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గారు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయం బాధ్యతలు అప్పగించబడినట్లు తెలిపారు. వారు గ్రామస్తులకు ఈ క్యాంపుల గురించి అవగాహన కలిపించి, ఆధార్ లేని వారు తప్పక క్యాంపుకు హాజరుకావలసిందిగా సూచించారు. ఆధార్ లేని వారు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలు మరియు అవసరమైన ఆధారాలు క్యాంప్‌కు తీసుకురావలసి ఉంటుంది. ఈ క్యాంప్‌కి హాజరయ్యే ప్రతి ఒక పివిటిజి వారు డొమెసైల్ ప్రూఫ్ మరియు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలి దరఖాస్తు ఫారాలు ఐటిడిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. మరియు ఇటీవల %ావీ జీూచీహీూచీ%, ప్రాధాన్య గిరిజన అభివృద్ధి కార్యక్రమాల కింద ఆధార్ ఉండటం అవసరమైనదిగా ప్రభుత్వం నొక్కి చెబుతోందని, అందువల్ల ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాలకు దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ అపూర్వ భరత్ గారు ఐ ఏ ఎస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంఘ సంస్కర్తలు సహకరించాలని కోరడమైనది. ఈ మేగా క్యాంపులకు అవసరమైన సమన్వయం మరియు పర్యవేక్షణ బాధ్యతలను ఐటిడిఏ అధికారులు మరియు పిఎంయు సిబ్బంది నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపులు ప్రజలందరికీ ఉపయోగపడేలా, అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.



## 'కరుప్పు' అంటూ వస్తున్న సూర్య.. టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. సూర్య 45గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాకు కరుప్పు (నలుపు) అనే టైటిల్ పెట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.



## 'పెద్ది'లో రామ్ బుజ్జిగా దివ్యేందు..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో 'మీర్జాపూర్' వెబ్‌సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. గురువారం మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఆసక్తికరమైన క్యారెక్టర్‌లో ఆయన కనిపించబోతున్నారు. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన దివ్యేందు పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్- బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఓటీటీకి పూరి జగన్నాథ్ తమ్ముడి సినిమా..

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాకు మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా ఓటీటీకి వచ్చేసింది. రిలీజైన ఐదు నెలల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ రోజు నుంచే సన్ నెక్ట్స్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ యాక్షన్ సీన్ కోసం 25 డాగ్స్‌తో ఫైట్ సీన్ తెరకెక్కించారు. కాగా.. హీరో సాయిరాం శంకర్ 143, బంపర్ ఆఫర్ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ ఇచ్చిన ఈ ఏడాది ఒక పథకం ప్రకారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ కథ మొత్తం 2014 విశాఖపట్నంలో జరుగుతూ ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ నీలకంఠ (సాయిరాం శంకర్) భార్య సీత (ఆషిమా నర్వాల్) షాపింగ్ కి వెళ్లగా అక్కడ భార్య మిస్ అవుతుంది. ఆమె ఏమైందో తెలియక ఇబ్బంది పడుతున్న సిద్ధార్థ డ్రగ్స్‌కు బానిస అవుతాడు. అయితే సిద్ధార్థతో కలిసి డ్రగ్స్ తీసుకునే దివ్య(భాను శ్రీ) అనూహ్యంగా దారుణమైన స్థితిలో హత్యకు గురవుతుంది.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com